ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



మంగళవారం 24-11-2026 | Tuesday 24November, 2026 | విజయవాడ | ⇨ పేజీలు: 8 | ⇨ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 01 సంచిక: 288 | Vol.No 01 Issue No . 288 | Vijayawada | www.visionandhra.in

వైద్యం నుంచి వ్యవసాయం వరకు
ఏఐ వినియోగం

– డేటా ఆధారిత నిర్ణయాలతో పాలనలో మెరుగైన ఫలితాలు

– ఆర్టీజీఎస్ సమీక్షలో అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, నవంబర్ 23: విజన్ ఆంధ్ర

వైద్యారోగ్యం నుంచి వ్యవసాయం వరకు వివిధ రంగాల్లో ఏఐ సాంకేతికతను వినియోగించుకుని మెరుగైన ఫలితాలు సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఆధునిక టెక్నాలజీ, ఏఐ స్టాక్ ద్వారా ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు శాఖల పనితీరు, ప్రభుత్వ ఆదాయాలను మెరుగుపర్చాలని నిర్దేశించారు. రియల్ టైమ్ గవర్నెన్సులో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌర సేవలను మరింత సమర్థవంతంగా, వేగంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఉద్యోగుల్లో సామర్థ్యాలను పెంపొందించేందుకు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం ఉండకూడదు

ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం ఏర్పడినప్పుడే మరింత మెరుగైన పాలన అందించేందుకు అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ ద్వారా ప్రజల నుంచి అందే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పర్యవేక్షణ లోపాలను సరిదిద్దుకుంటూ, ప్రతి శాఖ తన పనితీరును నిరంతరం సమీక్షించుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. రెవెన్యూ, లీగల్ ఏఐ స్టాక్ ద్వారా వివిధ అంశాలను విశ్లేషించి, అత్యుత్తమ పనితీరు సాధించేలా చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. భవిష్యత్తులో డేటా డ్రివెన్ డెసిషన్ మేకింగ్ అత్యంత కీలకంగా మారుతుందని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వ పనితీరుకు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు ఒక కొలమానంగా ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శాఖల ఉన్నతాధికారులు పర్యవేక్షణను మరింత బలోపేతం చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా పనిచేయాలని ఆదేశించారు. సమీక్షలో సాంఖిక సంక్షేమ, బీసీ సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖలు, ఆర్థిక శాఖ, మున్సిపల్, ఇంధన శాఖల ఉన్నతాధికారులు, ఆర్టీజీఎస్ అధికారులు పాల్గొన్నారు.

మేయర్ శ్రావణిని
పరామర్శించిన లోకేశ్

– ముక్కా ముత్యాలనాయుడు చిత్రపటానికి నివాళులు..

కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



విశాఖపట్నం విజన్ ఆంధ్ర

నగర మేయర్ ముక్కా శ్రావణిని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం పరామర్శించారు. శ్రావణి తండ్రి, టీడీపీ సీనియర్ నేత ముక్కా ముత్యాలనాయుడు ఇటీవల కన్నుమూసిన నేపథ్యంలో విశాఖలోని ఆమె నివాసానికి వెళ్లిన లోకేశ్.. కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ముత్యాలనాయుడు చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. కార్పొరేటర్గా, విశాఖ జిల్లా టీడీపీ బీసీ విభాగం ఉపాధ్యక్షుడిగా ఆయన పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు.

లోకేశ్ వెంట ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు చోడె పట్టాభిరాం, ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, పెందుర్తి నియోజకవర్గ ఇన్ఛార్జ్ గండి బాబ్జి, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు

జగన్ కుటుంబ వివాదాలకు,
తెలుగుదేశం పార్టీకి ఎలాంటి సంబంధం లేదు.

– సొంత తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్.. రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తారు.

– ఇంట్లో గొడవలను పరిష్కరించుకోవడం చేతకాక టీడీపీపై జగన్ బురద జల్లడం దుర్మార్గమైన చర్య

– టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



ఎన్టీఆర్ భవన్, మంగళగిరి విజన్ ఆంధ్ర

సొంత తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్ మోహన్ రెడ్డి.. రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి కుటుంబ గొడవల్లోకి తెలుగుదేశం పార్టీని, చంద్రబాబు గారిని లాగడం ఎంతవరకు సబబు అని నిలదీశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో మాట్లాడిన ఆయన.. మహిళా సంక్షేమం, మహిళా గౌరవం అంటే జగన్ దృష్టిలో మాటలకే పరిమితమని ఈ ఘటనతో మరోసారి రుజువైందని పేర్కొన్నారు. ఆడబిడ్డల పట్ల ఆయనకు ఏమాత్రం గౌరవం లేదనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని మండిపడ్డారు. సొంత తల్లి, చెల్లి రోడ్డున పడేసి వారు బాధపడుతుంటే చూస్తూ ఆనందించడం సిగ్గుమాలిన చర్య అని ధ్వజమెత్తారు.

కుటుంబ విభేదాలను రాజకీయ లబ్ధికి వాడుకోవడం జగన్ రెడ్డికి అలవాటే

"నిజానికి షర్మిల విషయం వారి కుటుంబ అంతర్గత వ్యవహారమని ఇంతకాలం సంయమనం పాటించాం. కానీ, ప్రతిసారీ మీ ఇంటి సమస్యలను తీసుకొచ్చి తెలుగుదేశం పార్టీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఆపాదించడం ఎంతవరకు సమంజసం? గతంలో వివేకానంద రెడ్డి హత్య జరిగినప్పుడు కూడా నిజానిజాలు తెలుసుకోకుండా, చంద్రబాబు నాయుడు గారే చేయించారంటూ 'నారాసుర రక్తచరిత్ర' అని విషప్రచారం చేశారు. ఇప్పుడు షర్మిల గారు మర్యాదపూర్వకంగా పెళ్లి శుభలేఖ ఇవ్వడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దగ్గరికి వస్తే, దానిపై కూడా వైసీపీ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలతో లేనిపోని ఆరోపణలు చేయిస్తూ దుమారం రేపుతున్నారు. గతంలో "పసుపు చీర కట్టుకొచ్చారు.. వీరంతా కుట్రలో భాగస్వాములై మా ఆస్తులు కొట్టేయడానికి ప్రయత్నిస్తున్నారు" అంటూ దిగజారుడు ప్రచారం చేశారు. అసలు మీ ఇంటి గొడవలకు తెలుగుదేశం పార్టీకి ఏంటి సంబంధం? రాజకీయ పరిణతి లేకపోవడం వల్ల, మీ సొంత కుటుంబ సమస్యలను పరిష్కరించుకోవడం చేతగాక, ప్రతి విషయంలోనూ చంద్రబాబు నాయుడు గారిపైనా, తెలుగుదేశం పార్టీ నేతలపైనా బురద జల్లడం మీకు అలవాటుగా మారింది. ఇకనైనా మీ కుటుంబ విభేదాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం మానుకుని, మీ ఇంటి సమస్యలను మీరే పరిష్కరించుకోవాలి" అని పల్లా శ్రీనివాసరావు హితవు పలికారు.

ధనదాహం తప్ప మానవీయ విలువలు లేని వ్యక్తి జగన్

"ఏ ఇంట్లోనైనా కుటుంబ సమస్యలు ఉండటం సహజం. కానీ, ఆ సమస్యలను నాలుగు గోడల మధ్య పరిష్కరించుకోవడం చేతగాక, కేవలం ఆస్తిపై స్వార్థంతో కన్నతల్లిని, తోబుట్టువును బయటకు నెట్టివేసి, ఆ నిందను తెలుగుదేశం పార్టీపై వేయడం ఎంతవరకు సరైనది. సోషల్ మీడియా వేదికగా ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తూ ఇంకెంతకాలం రాజకీయాల్లో బతుకుతారు. రాజకీయాల్లో కేవలం మాటలు చెప్తూ బతకడం కాదు జగన్ మోహన్ రెడ్డి! ముందు మీ ఇంటి సమస్యలను పరిష్కరించుకుని, ఆ తర్వాత రాష్ట్రంలోని మహిళా సోదరీమణులను ఉద్ధరిస్తామని మాట్లాడండి.

భారత్‌నేపాల్ బంధానికి మరింత బలం



– నేపాల్ పునర్నిర్మాణానికి రూ. 24 వేల కోట్ల సహకార ప్యాకేజీ.. రైలు, రహదారి, ఇంధన, విద్యా రంగాల్లో కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ: విజన్ ఆంధ్ర

భారత్, నేపాల్ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. నేపాల్ ప్రధాని బాలేంద్ర షా భారత్ పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య సహకారాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లే అంశాలపై చర్చించినట్లు తెలిపారు. నేపాల్‌లో వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల పునర్నిర్మాణం, దీర్ఘకాలిక అభివృద్ధికి 24 వేల కోట్ల నేపాలీ రూపాయల సహాయ ప్యాకేజీ ప్రకటించారు.

నేపాల్‌లో ఆగస్టులో సంభవించిన భారీ వరదల కారణంగా ప్రాణనష్టం జరగడంపై మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలు తిరిగి సాధారణ జీవితం సాగించేలా సహకరించడంతో పాటు, కొత్త అవకాశాలను సృష్టించడం, భవిష్యత్తులో ప్రకృతి విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ సహకార ప్యాకేజీ లక్ష్యమని పేర్కొన్నారు.భారత్, నేపాల్ సంబంధాలు కేవలం పొరుగు దేశాల మధ్య బంధం మాత్రమే కాదని, పరస్పర విశ్వాసం, ఆత్మీయత, ఉమ్మడి సంస్కృతి, చరిత్రతో ముడిపడిన అనుబంధమని ప్రధాని అభివర్ణించారు. ఇరు దేశాల ప్రజల సంతోషాలు, సమస్యలు ఉమ్మడివేనని, ఒకరి అభివృద్ధిలో మరొకరు భాగస్వాములుగా ఉంటూ కష్టకాలంలో అండగా నిలుస్తున్నామని తెలిపారు.

ఆధ్యాత్మిక అనుబంధానికి రైలు వారధి

భారత్, నేపాల్ మధ్య రామాయణంతో ముడిపడిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేయనున్నట్లు మోదీ తెలిపారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం తర్వాత ప్రపంచవ్యాప్తంగా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారని, 2025లో దాదాపు 30 కోట్ల మంది అయోధ్యను సందర్శించినట్లు పేర్కొన్నారు. తాజాగా ప్రారంభించిన 'సరయూకమలా ఎక్స్‌ప్రెస్' రైలు సేవతో అయోధ్యకు వచ్చే భక్తులు జనకపూర్‌లో సీతమ్మవారిని దర్శించుకునేందుకు మరింత సౌకర్యం కలుగుతుందన్నారు.

లుంబిని, బోధ్‌గయ సహా బౌద్ధ క్షేత్రాలు, శివశక్తి సంబంధిత పుణ్యస్థలాల మధ్య రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ఇరు దేశాలు కలిసి పనిచేస్తాయని తెలిపారు.

రవాణా, వాణిజ్య అనుసంధానానికి ప్రాధాన్యం

ఉత్తరాఖండ్‌నేపాల్ మధ్య ధార్చులా రహదారి వంతెనను ప్రారంభించడంతో పాటు, బనబసాలో సమగ్ర తనిఖీ కేంద్రానికి శంకుస్థాపన చేసినట్లు మోదీ వెల్లడించారు. నేపాల్‌లోని దోధారాచాందనీ సమగ్ర తనిఖీ కేంద్రం పనులను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. బిహార్, ఉత్తరప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాల నుంచి నేపాల్‌కు రహదారి, రైల్వే, సరిహద్దు అనుసంధాన ప్రాజెక్టులను వేగవంతం చేయనున్నట్లు చెప్పారు. నేపాల్ రవాణా వాణిజ్యానికి కాండ్లా, పారాదీప్ ఓడరేవుల వినియోగ సౌకర్యాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. వాణిజ్యం, రవాణా, పెట్టుబడుల ద్వారా నేపాల్ ఆర్థిక అభివృద్ధికి మరింత ఊతమివ్వనున్నట్లు పేర్కొన్నారు.

విజయవాడ మేయర్‌గా
వంగవీటి రాధా

– మేయర్, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం..

కొలువుదీరిన నూతన పాలకమండలి



విజయవాడ: విజన్ ఆంధ్ర

విజయవాడ నగర పాలక సంస్థ (వీఎంసీ) నూతన మేయర్‌గా జనసేన పార్టీ నేత వంగవీటి రాధాకృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల అధికారి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం నగరంలోని 86 డివిజన్ల నుంచి ఎన్నికైన కార్పొరేటర్లతో వరుసగా ప్రమాణ స్వీకారం చేయించారు.ఇటీవల జరిగిన నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. మొత్తం 86 డివిజన్లకు గాను కూటమి 76 స్థానాలను కైవసం చేసుకుంది. ఇందులో టీడీపీ 53, జనసేన 19, బీజేపీ 4 స్థానాల్లో గెలుపొందాయి. వైసీపీ 8 స్థానాలకే పరిమితం కాగా, సీపీఎం, స్వతంత్ర అభ్యర్థి ఒక్కో స్థానంలో విజయం సాధించారు.మేయర్, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారంతో విజయవాడ నగరంలో నూతన పాలకమండలి అధికారికంగా కొలువుదీరింది. తదుపరి నిర్వహించే ప్రత్యేక సమావేశంలో కొత్త డిప్యూటీ మేయర్‌ను కార్పొరేటర్లు ఎన్నుకోనున్నారు.

పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ దౌర్జన్యాలపై
ఎన్నికల కమిషన్ కు టీడీపీ నేతల ఫిర్యాదు



– రక్తపాతమే రాజకీయంగా మార్చుకున్న జగన్.. హింసతో ఓట్లు రాలవన్న ఎమ్మెల్సీ వర్ల రామయ్య

– ఆ ఐదారు నియోజకవర్గాలపైనే వైసీపీ టార్గెట్.. ప్లాన్ ప్రకారమే దాడులు

– ఆళ్లగడ్డ, గురజాల, తాడిపత్రి, పుంగనూరు, పులివెందుల ఈ నియోజకవర్గాలపైనే వైసీపీ ప్రత్యేక ఫోకస్

– కొంతమంది నేతల్ని, నియోజకవర్గాల్ని ఎంచుకుని మరీ దాడులు చేయిస్తున్నారు

– కుటుంబ విభేదాలనే పరిష్కరించలేని జగన్.. రాష్ట్రానికి ఏం న్యాయం చేస్తారు?

– ప్రజాస్వామ్యాన్ని రక్తసిక్తం చేస్తున్న వైసీపీ మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఈసీకి వినతి

విజన్ ఆంధ్ర

రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా పలు జిల్లాల్లో వైసీపీ శ్రేణులు దౌర్జన్యాలకు దిగుతూ, తెలుగుదేశం పార్టీ మద్దతుదారులపై దాడులు చేయడంపై టీడీపీ నేతల బృందం నేడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది.


వియత్నాంలో ఐఎన్ఎస్ సహ్యాద్రి పర్యటన

– దా నాంగ్ పోర్టులో మూడు రోజుల పర్యటన పూర్తి.. భారత్‌వియత్నాం నౌకాదళ సంబంధాల బలోపేతానికి కీలక అడుగు

న్యూఢిల్లీ/వియత్నాం,

భారత నౌకాదళానికి చెందిన స్వదేశీ యుద్ధనౌక ఐఎన్ఎస్ సహ్యాద్రి వియత్నాంలోని దా నాంగ్ నౌకాశ్రయంలో మూడు రోజుల పర్యటనను విజయవంతంగా ముగించింది. నవంబర్ 20 నుంచి 22 వరకు సాగిన ఈ పర్యటనలో ఇరు దేశాల నౌకాదళాల మధ్య సహకారం, పరస్పర అవగాహన పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించారు

.పర్యటనలో భాగంగా వియత్నాం నౌకాదళ ఉన్నతాధికారులతో చర్చలు, ఇరు దేశాల నౌకాదళ సిబ్బంది పరస్పరం యుద్ధనౌకలను సందర్శించడం, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి కార్యకలాపాలు జరిగాయి. వీటి ద్వారా ఇరు నౌకాదళాల మధ్య వృత్తిపరమైన సంబంధాలు, పరస్పర విశ్వాసం, స్నేహభావం మరింత బలపడేందుకు అవకాశం కలిగింది.భారత్‌వియత్నాం సముద్ర భాగస్వామ్యం ఇరు దేశాల నౌకాదళాల మధ్య నిరంతర సంబంధాలు, సముద్ర భద్రత, సహకారంపై ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. భారత దేశ తూర్పు దిశగా అడుగులు (యాక్ట్ ఈస్ట్) విధానం, ప్రాంతీయ భద్రత, అభివృద్ధి కోసం పరస్పర సహకారాన్ని ప్రోత్సహించే మహాసాగర్ దృక్పథంలో భాగంగా ఈ పర్యటన చేపట్టారు. మిత్రదేశాల నౌకాదళాలతో సంబంధాలను బలోపేతం చేస్తూ, సముద్ర రంగంలో సహకారాన్ని విస్తరించేందుకు భారత నౌకాదళం చేస్తున్న నిరంతర ప్రయత్నాల్లో ఈ పర్యటన కీలకంగా నిలిచింది.



సంపాదకీయం

లాభాలే ముఖ్యమా...

ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ పారిశ్రామిక సంస్థలను ఉద్దేశించి సంధించిన కొన్ని కీలక ప్రశ్నలు కేవలం చప్పట్లతో సరిపెట్టేవికావు. ఆయా సంస్థలు వాటిపై లోతుగా ఆలోచించాల్సిన బాధ్యతలు. గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ సంస్థలకు పన్ను రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తోంది. పరిశ్రమల పెట్టుబడులను ప్రోత్సహిస్తోంది. అయినప్పటికీ ఉద్యోగాల కల్పన ఆశించిన స్థాయిలో ఎందుకు లేదు? కార్పొరేట్ సంస్థల లాభాలు పెరుగుతున్నాయి. మరి ఉద్యోగుల జీతాలు అదే స్థాయిలో ఎందుకు పెరగడం లేదు? పరిశ్రమల లాభాలు దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజలకు ఎంతవరకు చేరుతున్నాయి? భారత దేశంలోనే భారీ మార్కెట్ ఉన్నప్పటికీ భారతీయ కంపెనీలు ప్రపంచ మార్కెట్లలో మరింత బలంగా ఎందుకు పోటీ పడడం లేదు ? దేశీయ మార్కెట్‌పై మాత్రమే ఆధారపడకుండా అంతర్జాతీయ మార్కెట్‌లో విస్తరించే సామర్థాన్ని పరిశ్రమలు ఎందుకు పెంచుకోవడం లేదు?ఈ ప్రశ్నలు ఇప్పుడు కార్పొరేట్ రంగంలో చర్చనీయాంశం అవుతున్నాయి. ప్రభుత్వం కార్పొరేట్ పన్నును 30% నుండి 22%కి తగ్గించడంతో పాటు రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇచ్చినప్పటికీ, ఆ ప్రయోజనాలను కంపెనీలు ఉద్యోగుల జీతాల పెంపుకు, కొత్త ఉద్యోగాల కల్పనకు ఎందుకు ఉపయోగించడం లేదని ఆయన ప్రశ్నించారు.నాణ్యత విషయంలో మార్పు. దేశీయ వినియోగదారులను తక్కువగా అంచనా వేయవద్దని, విదేశాలకు పంపే వస్తువులకే కాకుండా భారతీయులకు అందించే ఉత్పత్తులలోనూ అంతర్జాతీయ స్థాయి ('ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ') నాణ్యత ఉండాలని స్పష్టం చేశారు.? 'ఇండియా ఫస్ట్' నినాదం. వచ్చే 20 ఏళ్ల పాటు ప్రతి దీర్ఘకాలిక పెట్టుబడి నిర్ణయంలోనూ 'ఇండియా ఫస్ట్' విధానాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. దిగుమతుల తగ్గింపు, వ్యవసాయ పెట్టుబడులు. ఫార్మా ముడిసరుకులు, ప్రత్యేక స్టీల్, అల్యూమినియం వంటి రంగాల్లో దేశీయ తయారీని పెంచి దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాలని సూచించారు. అలాగే వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో కార్పొరేట్ పెట్టుబడులు పెరగాలన్నారు. పేదరిక నిర్మూలనపై వ్యాఖ్యలు. గత 12-13 ఏళ్లలో సరైన విధానాల వల్ల సుమారు 50 కోట్ల మంది భారతీయులు పేదరికం నుండి బయటపడ్డారని ప్రధాని పేర్కొన్నారు. బడ్జెట్‌కు ముందు మరోసారి కొత్త రాయితీలు, సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడమే కాదు, పారిశ్రామిక సంస్థలు ఎంతవరకు తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నాయో నిజాయితీగా ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం వచ్చిందని ప్రధాని ప్రశ్నల సారాంశం వెల్లడించింది. 2024-25 ఆర్థిక సర్వే ప్రకారం భారతీయ కంపెనీల లాభాలు గత 15 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా జిడిపిలో 4.8 శాతానికి చేరుకున్నాయి. లాభాల వృద్ధి 22.3 శాతం పెరిగింది. ఉపాధి వృద్ధి మాత్రం 1.5 శాతం మాత్రమే. ఉద్యోగుల వ్యయాల వృద్ధి 13 శాతం కాగా, నామమాత్రపు వేతన వృద్ధి 5 శాతం మాత్రమే. చాలా కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను, ఖర్చులను తగ్గించడం, ఉద్యోగులపై వ్యయాన్ని నియంత్రించడం, లాభాల మార్జిన్లు పెంచుకోవడం వంటి చర్యలు చేపడుతున్నాయి. కంపెనీల లాభాలు పెరుగుతుండడం స్వాగతించదగినదే. కానీ ఉద్యోగుల జీతాలు పెరగకుండా నిలిచిపోవడం, ఉద్యోగాల కల్పన మందగించడం జరిగితే ఆర్థిక వ్యవస్థలో వినియోగదారులనుంచి వచ్చే డిమాండ్ బలహీన పడుతుంది. కార్మికులు కూడా వినియోగదారులే అన్న సంగతి మరిచిపోరాదు.ఉద్యోగుల వేతనాలు పెరిగితే, ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుందని ప్రధాన ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్, ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అనురాధ ఠాకూర్ అభిప్రాయం పడడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. వేతనాల పెరుగుదల అనేది కేవలం ఉద్యోగుల సంక్షేమం అంశం మాత్రమే కాదు. అది దేశీయ మార్కెట్‌ను బలోపేతం చేసే ఆర్థిక విధానం కూడా. పరిశ్రమల్లో కొత్త పెట్టుబడులను ప్రోత్సహించడానికి, పరిశ్రమల విస్తరణకు అవకాశం కల్పించడానికి, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడానికి, తయారీ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం 2019లో కార్పొరేట్ పన్ను రేటును సాధారణ దేశీయ కంపెనీలకు 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించింది. అలాగే పన్ను విధానాల్లో సంస్కరణలు, జిఎస్‌టి మార్పులు, వినియోగదారులకు పన్ను ఉపశమనం వంటి చర్యలు చేపట్టింది. ప్రభుత్వం పన్ను తగ్గించిందని ప్రతీ కంపెనీ వెంటనే ఉద్యోగాలను పెంచాల్సిందేనని చెప్పలేం. ఎందుకంటే పెట్టుబడి నిర్ణయాలపై మార్కెట్ డిమాండ్, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, వడ్డీరేట్లు, ముడిసరకు ధరలు కూడా ప్రభావం చూపుతాయి. అయితే రాయితీలు పొందుతున్న సంస్థలు తమ పెట్టుబడులు, ఉపాధి, ఉత్పాదకత ఫలితాలపై పారదర్శకమైన బాధ్యత వహించాల్సి ఉంది. ప్రభుత్వ ప్రోత్సాహకాలు హక్కులుగా కాకుండా దేశ ఆర్థిక అభివృద్ధికి దోహదపడే అవకాశాలుగా పరిశ్రమలు సద్వినియోగం చేసుకోవాలి. దేశంలో భారీ స్వదేశీ మార్కెట్‌పై పరిశ్రమలు చూపిస్తున్న ధోరణిని కూడా మోడీ సమంజసంగా ప్రశ్నించారు. నాణ్యత లేని వస్తువులను కూడా తప్పనిసరిగా కొనుగోలు చేసేవారిగా స్వదేశీ వినియోగదారులను చూడకూడదని, విదేశాలకు ఎగుమతి చేసే వస్తువులకు మాత్రమే అత్యుత్తమ నాణ్యతను రూపొందించడం సరైన పద్ధతి కాదని నిలదీశారు. దేశీయ వినియోగదారులకు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన ఉత్పత్తులను అందించాలని పరిశ్రమలకు సూచించారు. అలాగే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కేవలం సౌకర్యవంతమైన విజయంగా భావించకూడదని, ఆ ఒప్పందాల ద్వారా లభించే వ్యాపార అవకాశాలను మెరుగైన ఉత్పత్తుల రూపకల్పన, సాంకేతికత, మార్కెటింగ్, పంపిణీ వ్యవస్థల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని ప్రధాని మోడీ సూచించారు. కేవలం అత్యున్నత సాంకేతిక రంగాల్లో లభించే ఉద్యోగాలు మాత్రమే లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేవు. ఎక్కువ మందికి ఉపాధి కల్పించే తయారీ పరిశ్రమలు, ఆధునిక సేవా రంగాలు, అప్రెంటిస్‌షిప్ శిక్షణలు, వృత్తి విద్యల్లో శిక్షణలు, కంపెనీలకు విస్తృతంగా దోహదపడతాయి. భారత దేశం ప్రపంచం లోనే అత్యధిక జనాభా కలిగిన దేశాల్లో ఒకటి. ఏటా లక్షలాది మంది యువత తమ చదువులు పూర్తి చేసుకుని మార్కెట్లోకి వస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఆర్థిక వృద్ధికి అనుగుణంగా నాణ్యమైన ఉద్యోగాలు ఏర్పడకపోతే 'డెమోగ్రఫిక్ డివిడెండ్' అనేది 'డెమోగ్రఫిక్ ఛాలెంజ్' గా మారే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కార్పొరేట్ సంస్థలు తమ లాభాలు, వ్యాపార అభివృద్ధి గురించి మాత్రమే ఆలోచించకుండా ఉద్యోగుల సంక్షేమం, న్యాయమైన వేతనాలు, ఉపాధి కల్పన, దేశ ఆర్థిక అభివృద్ధి తదితర అంశాలను తమ బాధ్యతలుగా ఆచరణలో నిరూపించుకోవాలి

ఏపీలో గ్రూప్2 నోటిఫికేషన్

అమరావతి: విజన్ ఆంధ్ర

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు శుభవార్త. రాష్ట్రంలో గ్రూప్2 ఉద్యోగాల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) పూర్తి స్థాయి నోటిఫికేషన్ విడుదల చేసింది. గతంలో ప్రకటించిన 686 ఖాళీల సంఖ్యను పెంచి 720కి పైగా పోస్టుల భర్తీకి అవకాశం కల్పించినట్లు తాజా వివరాలు వెల్లడిస్తున్నాయి. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు డిసెంబరు 11వ తేదీ వరకు గడువు ఇచ్చారు. స్క్రీనింగ్ పరీక్షను 2027 ఫిబ్రవరి 21న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.
రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న కీలక పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఉద్యోగార్థులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న గ్రూప్2 నియామక ప్రక్రియలో ఖాళీల సంఖ్య పెరగడం అభ్యర్థులకు ఊరటనిచ్చే అంశంగా మారింది. మొత్తం పోస్టుల్లో 471 ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు, 249 నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు ఉన్నట్లు వివరాలు సూచిస్తున్నాయి.

ప్రధాన పోస్టుల వివరాలు

గ్రూప్2 నోటిఫికేషన్‌లో పలు కీలక శాఖలకు సంబంధించిన ఉద్యోగాలు ఉన్నాయి. అత్యధికంగా 203 డిప్యూటీ తహసీల్దార్ పోస్టులు, 176 డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (డిప్యూటీ ఎంపీడీఓ) పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు 91 సీనియర్ అకౌంటెంట్ పోస్టులు, 80 అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్ఓ) పోస్టులను భర్తీ చేయనున్నారు.జూనియర్ అకౌంటెంట్, జీఎస్టీ ఆఫీసర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ తదితర పోస్టులు కూడా నోటిఫికేషన్‌లో చోటు దక్కించుకున్నాయి. వివిధ శాఖల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో గ్రూప్2 నియామకాలు రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులకు ప్రాధాన్యంగా మారాయి.

డిగ్రీ అర్హతతో దరఖాస్తు

గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అయితే కొన్ని పోస్టులకు ప్రత్యేక విద్యార్హతలు, ఇతర నిబంధనలు వర్తించే అవకాశం ఉంది. అందువల్ల అభ్యర్థులు పోస్టుల వారీగా అర్హతలను సమగ్ర నోటిఫికేషన్‌లో పరిశీలించాల్సి ఉంటుంది.వయోపరిమితి, రిజర్వేషన్లు, జీతభత్యాలు, ఇతర అర్హతల వివరాలను కూడా అధికారిక నోటిఫికేషన్ ఆధారంగా తెలుసుకోవాలని సూచించారు.

మూడు దశల్లో ఎంపిక ప్రక్రియ

గ్రూప్2 ఉద్యోగాల ఎంపిక ప్రక్రియలో తొలుత స్క్రీనింగ్ టెస్ట్ లేదా ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులను మెయిన్స్ పరీక్షకు అనుమతిస్తారు. అనంతరం పోస్టుల స్వభావాన్ని బట్టి కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ (సీపీసీ) నిర్వహించవచ్చు. చివరి దశలో డ్రువపత్రాల పరిశీలన చేపట్టి ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తారు.
ప్రిలిమ్స్ పరీక్షను 2027 ఫిబ్రవరి 21న ఆఫ్‌లైన్ విధానంలో ఓఎంఆర్ సమాధాన పత్రాల ద్వారా నిర్వహించనున్నట్లు సమాచారం. పరీక్షకు సంబంధించిన పూర్తి విధివిధానాలు, సిలబస్, ఇతర మార్గదర్శకాలను ఏపీపీఎస్సీ అధికారిక నోటిఫికేషన్‌లో పొందుపరిచారు.

దరఖాస్తులకు డిసెంబరు 11 చివరి గడువు

గ్రూప్2 ఉద్యోగాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. అభ్యర్థులు 2026 డిసెంబరు 11వ తేదీ రాత్రి 11.59 గంటలలోపు తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది. చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవడం మంచిదని అభ్యర్థులకు సూచిస్తున్నారు.పోస్టుల వారీగా ఖాళీల సంఖ్య, విద్యార్హతలు, వయోపరిమితి, రిజర్వేషన్లు, పే స్కేలు, పరీక్షా విధానం, సిలబస్ తదితర వివరాల కోసం ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ psc.ap.gov.in ను సందర్శించాలి. నోటిఫికేషన్‌లోని మార్గదర్శకాలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే అభ్యర్థులు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

తుఫాను నష్టాల నమోదు వేగవంతం చేయాలి

– ఒక్క అర్హుడైన రైతూ మిగలకూడదు
–అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం

అమరావతి, నవంబరు 10: విజన్ ఆంధ్ర ఆర్నాల్, మురసు తుఫానుల ప్రభావంతో రాష్ట్రంలో దెబ్బతిన్న వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టాల నమోదును వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, ఇంకా నమోదు కావాల్సిన పంటల విస్తీర్ణం, రైతుల వివరాలను జిల్లాలవారీగా గుర్తించాలని స్పష్టం చేశారు. అర్హులైన ఒక్క రైతు కూడా నష్టపరిహారం నమోదు ప్రక్రియలో మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో ఇటీవల సంభవించిన రెండు తుఫాన్ల కారణంగా వ్యవసాయ పంటలకు 4,61,194 హెక్టార్లలో, ఉద్యాన పంటలకు 29,960 హెక్టార్లలో నష్టం వాటిల్లినట్లు అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించి నష్టాల నమోదు, ఎన్యూమరేషన్ పురోగతిని సమీక్షించారు.

ఆర్నాబ్ తుఫానుతో భారీ నష్టం

ఆర్నాబ్ తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని 15 జిల్లాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. మొత్తం 10,90,933 హెక్టార్ల సాగు విస్తీర్ణానికి గాను 3,27,843 హెక్టార్లలో పంట నష్టం నమోదైందని తెలిపారు. ఇది మొత్తం సాగు విస్తీర్ణంలో 30.05 శాతమని పేర్కొన్నారు. ఈ తుఫాను ప్రభావంతో 5,23,136 మంది రైతులు నష్టపోయారని వెల్లడించారు. పంటలు దెబ్బతినడంతో 9,78,091 టన్నుల వ్యవసాయ ఉత్పత్తి నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. దీని ద్వారా సుమారు రూ.2,392.84 కోట్ల ఆర్థిక నష్టం సంభవించినట్లు అధికారులు తెలిపారు. కోనసీమ జిల్లాలో తుఫాను ప్రభావం అత్యధికంగా కనిపించిందని, అక్కడ 99.19 శాతం సాగు విస్తీర్ణం దెబ్బతిన్నట్లు వివరించారు. జిల్లాలో 94,808 మంది రైతులకు సంబంధించి రూ.348.88 కోట్ల నష్టం నమోదైందని పేర్కొన్నారు
ఆర్నాబ్ తుఫాను నష్టాలకు సంబంధించి రాష్ట్ర విపత్తు స్పందన నిధి (ఎస్‌డీఆర్ఎఫ్) కింద రూ.815.57 కోట్లు, జాతీయ విపత్తు స్పందన నిధి (ఎన్‌డీఆర్ఎఫ్) కింద రూ.714.96 కోట్లను అంచనా వేసినట్లు అధికారులు



వివరించారు.

మురసు తుఫానుతో 1.33 లక్షల హెక్టార్లలో నష్టం

మురసు తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని 9 జిల్లాల్లో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి. మొత్తం 5,62,445 హెక్టార్ల సాగు విస్తీర్ణానికి గాను 1,33,351 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఇది సాగు విస్తీర్ణంలో 23.71 శాతంగా నమోదైందన్నారు. ఈ తుఫాను కారణంగా 1,86,269 మంది రైతులు ప్రభావితమయ్యారని వివరించారు.
మురసు తుఫాను వల్ల 3,38,302 టన్నుల పంట ఉత్పత్తి నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. ఆర్థికంగా రూ.816.53 కోట్ల నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ నష్టాలకు సంబంధించి ఎస్‌డీఆర్ఎఫ్ కింద రూ.321.64 కోట్లు, ఎన్‌డీఆర్ఎఫ్ కింద రూ.266.67 కోట్లను అంచనా వేసినట్లు వెల్లడించారు.

ఉద్యాన పంటల నమోదు ఇలా..

వ్యవసాయ పంటలతో పాటు ఉద్యాన పంటలకు జరిగిన నష్టాలపైనా మంత్రి సమీక్షించారు. ఆర్నాబ్ తుఫాను కారణంగా 15 జిల్లాల్లోని 215 మండలాలు, 1,310 గ్రామాల్లో 23,211.48 హెక్టార్ల ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు. ఈ నష్టంతో 58,990 మంది రైతులు ప్రభావితమయ్యారని వివరించారు.
ఇప్పటివరకు 58,630 మంది రైతులకు సంబంధించి 23,035.08 హెక్టార్లలో నష్టాల నమోదు పూర్తయిందని పేర్కొన్నారు. ఇది మొత్తం దెబ్బతిన్న ఉద్యాన విస్తీర్ణంలో 99.24 శాతమని తెలిపారు. మరో 176.40 హెక్టార్లలో 360 మంది రైతుల వివరాల నమోదు మాత్రమే పెండింగ్‌లో ఉందన్నారు. మొత్తం 15 జిల్లాల్లో 14 జిల్లాలు నూరు శాతం ఎన్యూమరేషన్ పూర్తి చేయగా, కృష్ణా జిల్లాలో 86.67 శాతం పూర్తయినట్లు వివరించారు.

మురసు ఉద్యాన నష్టాల నమోదు 32.77 శాతమే

మురసు తుఫాను ప్రభావంతో 8 జిల్లాల్లోని 106 మండలాలు, 530 గ్రామాల్లో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 6,748.52 హెక్టార్లలో పంటలు దెబ్బతినగా, 12,586 మంది రైతులు ప్రభావితమయ్యారని వెల్లడించారు.
అయితే ఈ తుఫానుకు సంబంధించి ఉద్యాన పంటల నష్టాల నమోదు ఇంకా పూర్తికాలేదు. ఇప్పటివరకు 3,392 మంది రైతులకు చెందిన 2,211.73 హెక్టార్లలో మాత్రమే ఎన్యూమరేషన్ పూర్తయిందని అధికారులు వివరించారు. ఇది మొత్తం దెబ్బతిన్న విస్తీర్ణంలో 32.77 శాతం మాత్రమేనని తెలిపారు. ఇంకా 4,536.79 హెక్టార్లలో 9,194 మంది రైతుల వివరాలు నమోదు చేయాల్సి ఉందని వెల్లడించారు.

క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలనకు ఆదేశం

రెండు తుఫాన్ల వల్ల జరిగిన పంట నష్టాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులకు సూచించారు. జిల్లాలవారీగా ఇంకా నమోదు చేయాల్సిన పంటల విస్తీర్ణం, ప్రభావిత రైతుల సంఖ్యను గుర్తించి ఎన్యూమరేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.నష్టపోయిన ప్రతి అర్హ రైతు వివరాలు ప్రభుత్వ రికార్డుల్లో నమోదు కావాలని, ఎలాంటి అర్హుడూ మిగిలిపోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ వివరాలను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. తుఫాన్ల కారణంగా నష్టపోయిన రైతులకు సహాయం అందించే ప్రక్రియలో నష్టం నమోదు కీలకమైనందున ఈ పనిని ప్రాధాన్యంగా చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

రెండో పూట ఉరకలేసిన
కూటమి ప్రచార జోష్.

గుడివాడ విజన్ ఆంధ్ర

స్థానిక 31,32,33,35,34 వార్డుల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విస్తృత పర్యటన
ఎమ్మెల్యే రాము ప్రచార ర్యాలీలో పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్న కూటమి శ్రేణులు.
-చైర్మన్ గా మరీదు కరుణ,కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి. -భ్రష్ట పట్టిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం, కోట్ల నిధులు తెచ్చాం: ఎమ్మెల్యే రాము. -ప్రతిపక్షం వల్ల ఉపయోగం లేదు. అభివృద్ధి కూటమితోనే సాధ్యం: ఎమ్మెల్యే రాము. -ఐ లవ్ గుడివాడ...నా ప్రతి ఆలోచన గుడివాడ గురించే:ఎమ్మెల్యే రాము-అరాచకవాదులు, దుర్మార్గులకు అవకాశం ఇవ్వొద్దు: ఎస్డబ్ల్యూసి చైర్మన్ రావి. -రౌడీ షీటర్ నీతిమంతుడిలా కాకమ్మ కథలు చెబుతున్నాడు...5 ఏళ్లు కన్నుమిన్ను కాకుండా అరాచకాలు చేశారు. -రావి.పబ్లిసిటీ కోసం ట్యాంకులపై బొమ్మలు వేసుకొని...నీళ్లు దానం చేశామని బిల్డప్: రావి.పాతికేళ్లు ఏమీ ఆశించకుండా పనిచేశా, మా కుటుంబం అంతే: రావి . గద్దం గ్యాంగ్ గుడివాడను భ్రష్ట పట్టించింది. -రావి .అందరికీ అందుబాటులో ఉంటా, రామన్న నాయకత్వంలో గుడివాడ అభివృద్ధి: చైర్మన్ అభ్యర్థి మరీదు కరుణ-గుడివాడ పట్టణంలో ఆదివారం రెండో పూట కూటమి శ్రేణుల ఉత్సాహం ఉరకలేసింది. జన నీరాజనాల మధ్య ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూటమి నాయకులతో కలిసి మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు.
-ఏపీ ఎస్డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి పట్టణంలోని 31, 32, 33, 35, 34 వార్డుల పరిధిలోని మందపాడు,న్యూ కాలనీ, తట్టివర్రు రోడ్డు, ఆదర్శనగర్,పెద్దఎరుకపాడు, చెంచుపేట, రైలుపేట, కార్మికనగర్ తదితర ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రతి వార్డులో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు ఓట్లు కూటమి అభ్యర్థులకు వేసి చైర్మన్ గా మరీదు కరుణ, కౌన్సిలర్లుగా కూటమి అభ్యర్థులు మర్ల సోనీ ప్రియా, గూడపాటి గౌరీ, పుచ్చకాయల సత్యదేవి, కోరపాటి కరుణ కుమారి, పైడిముక్కల వాణిలను భారీ మెజారిటీలతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పర్యటనలో భాగంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము. పెద ఎరుకపాడులో పుట్టినరోజు ప్రార్థనలో పాల్గొన్నారు.
వార్డుల ప్రధాన కూడళ్లలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ...గుడివాడపై ఇష్టంతో పని చేస్తున్నానని, కష్టంగా ఏదీ చేయడం లేదని అన్నారు. రెండున్నరేళ్లలో తానేంటో ప్రజలు చూశారని పేర్కొన్నారు. ఎన్నికల కౌంటింగ్ తర్వాత గన్నవరం ఫ్లైట్ ఎక్కి వెళ్లిపోతానని అన్న వ్యక్తులే కౌంటింగ్ మొదలవగానే కేంద్రం నుండి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు.మాజీ ఎమ్మెల్యే గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిదని వ్యాఖ్యానించారు. ఆ మహానుభావుడు భ్రష్ట పట్టించిన సర్వ వ్యవస్థలను ఇప్పుడు గాడిలో పెడుతున్నామని అన్నారు.
సర్వనాశనమైన రోడ్లు, డ్రైనేజీల వ్యవస్థలను బాగు చేయడానికి కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చానని తెలిపారు.ప్రజలకు మాట ఇస్తున్నానని, తనతో పాటు పని చేయడానికి ఒక చైర్మన్, 48 మంది కౌన్సిలర్లు సిద్ధమవుతున్నారని, వారితో పని చేయించడానికి తాను రెడీగా ఉన్నానని, మీరందరూ వారిని కౌన్సిల్ కు పంపాలని కోరారు.సమస్యలు పరిష్కరించాలన్నా, అభివృద్ధి చేయాలన్నా అది కూటమికి చెందిన వారితోనే సాధ్యమని స్పష్టం చేశారు. ప్రతిపక్షం వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని అన్నారు.ప్రతిపక్ష అభ్యర్థులను తాను వ్యక్తిగతంగా ఏమీ అనలేదని, కానీ వారి వల్ల ప్రజలకు, వార్డులకు ఒరిగేది శూన్యమని పేర్కొన్నారు.ఐ లవ్ గుడివాడ అన్న ఎమ్మెల్యే రాము,ప్రతి క్షణం, ప్రతి ఆలోచన గుడివాడ గురించేనని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.-ఏపీ ఎస్డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...అరాచకవాదులు, దుర్మార్గులకు అస్సలు అవకాశం ఇవ్వకూడదని పిలుపునిచ్చారు.రౌడీ షీటర్ అయిన వ్యక్తి ఎన్నికల ప్రచారంలో నీతిమంతుడిలా మాట్లాడుతూ కాకమ్మ కథలు చెబుతున్నారని విమర్శించారు.అధికారంలో ఉన్న ఐదేళ్లు కన్నుమిన్ను కాకుండా అరాచకాలు చేశారని ఆరోపించారు. ప్రతిపక్షం నుండి పోటీ చేస్తున్న సోదరి అంటే తమకు గౌరవం ఉందని,ఇలాంటి నిమిడిని భరిస్తున్నందుకు ఆ సోదరికి దండం పెట్టవచ్చని అన్నారు.వాళ్లు చేసిన దుర్మార్గాలు ఇంకా కళ్లముందు కదలాడుతున్నాయని అన్నారు.పనికిమాలిన వాళ్లకి అధికారం ఇస్తే జరిగిన నష్టం చూశామని, అమాయకులైన యువకులను గంజాయికి బానిసలను చేశారని ఆరోపించారు. నీటి సరఫరా వ్యవస్థలు అభివృద్ధి చేయకుండా, ట్యాంకులపై బొమ్మలు వేసుకుని పబ్లిసిటీ చేసుకుంటూ ప్రజలకు నీళ్లు దానం చేశామని బిల్డప్ ఇచ్చుకున్నారని విమర్శించారు.కానీ తాము వచ్చిన తర్వాత త్రాగునీటి వ్యవస్థను అభివృద్ధి చేశామని, 20 ఏళ్లు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు.వైసీపీని, ఆ పార్టీలో ఉన్న దుర్మార్గులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాను పాతికేళ్లు రాజకీయ జీవితంలో ఉన్నానని, ఏమీ ఆశించకుండా పనిచేశానని, తమ కుటుంబం నుండి కూడా అలాగే పనిచేశారని తెలిపారు. కానీ వైసీపీకి చెందిన గద్దం గ్యాంగ్ గుడివాడను భ్రష్ట పట్టించారని విమర్శించారు. -చైర్మన్ అభ్యర్థి మరీదు కరుణ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలతో కలిసి పని చేస్తానని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వం ద్వారానే ప్రజలకు మంచి జరుగుతుందని, రెండున్నరేళ్లలో రాష్ట్రంలో, గుడివాడలో జరిగిన అభివృద్ధే నిదర్శనమని అన్నారు.చైర్మన్ గా తనను, 48 మంది కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని శిరస్సు వంచి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యే రామన్న నాయకత్వంలో మనందరం గుడివాడను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రచారంలో నందివాడ జడ్పిటిసి దుడ్ల రాజ్ ప్రదీప్ కుమార్, టిడిపి నాయకులు గోర్జీ సత్యనారాయణ,చేకూరు జగన్మోహన్రావు ,దేవేంద్రుడు, కోలవెన్ను గోపాలకృష్ణ,గోవాడ శివ.గూడపాటి రాజు,చిన్నబాబు,కోలా నెహ్రూ,కోసూరి అనిల్.దారపు రెడ్డి మనీశ్వరరావు, గద్దం శేషు.పైడిముక్కల వంశీ,కూరపాటి విజయ్,రాజేష్,కొండలు,జమీర్ భాష,అలీ,అమీర్ భాష,శ్రీనివాసరావు,జనసేన రాజేష్, సందు పవన్,పుచ్చకాయల రాజేష్, నాగర్ భాష,కొనకేశవ్,పెద్ద సంఖ్యలో పాల్గొన్న కూటమి శ్రేణులు,కార్యకర్తలు,ప్రజానీకం.

ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో కదిరి విద్యార్థుల ప్రభంజనం

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన మహమ్మద్ కైఫ్,మోమిన్ షేక్ రబ్బన్











కదిరి, నవంబర్ 23

(విజన్ ఆంధ్ర ప్రతినిధి)

70 వ ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలు మన్యం జిల్లా పాల్కొండ లో నవంబర్ 21నుండి 23 వరకు సి.యల్. నాయుడు డిగ్రీ కళాశాలలో జరిగాయి.ఈ పోటీలకు రాష్ట్రం నుండి 13 జిల్లాలు నుండి వివిధ వయస్సు ఆధారంగా అనగా అండర్ 14,17,19 విభాగాల లో బాల బాలికలకు పోటీలు జరిగాయిఈ పోటీలలో, శ్రీ సత్యసాయి జిల్లా నుండి కదిరి కి చెందిన విద్యార్థులు 6 మంది పాల్గొనగా 2 బంగారు,2 రజత,2 కాంశ్య పతకాలు సాధించారు. వివరాలు ఈ పోటీలు అండర్ 14,-55 కేజీలు విభాగంలో శ్రీ శాంతినికేతన్ పాఠశాలలో చదువుతున్న మొహమ్మద్ కైఫ్ బంగారు పతకాన్ని, అండర్ 19, -74 కేజీల విభాగంలో జైన్ పాఠశాల విద్యార్థి రబ్బన్ బంగారు పతకాన్ని ,అండర్ 17,+ 82 కేజీల విభాగంలో ఆఫ్నాన్ నవాజ్ కాంశ్య పతకాన్ని,అండర్ 19,-50 కేజీల విభాగంలో సెయింట్ మేరీ పాఠశాలలో చదువుతున్న ఉమ్మర్ ఫరూక్ కాంశ్య పతకాన్ని అండర్ 17,-82 కేజీల విభాగంలో రెహన్ రజత పతకాన్ని అండర్ 17, 64 కేజీల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రోషిని రజత పతకాన్ని ను సాధించారు.ఈ ఎస్.జి.ఎఫ్ కరాటే పోటీలలో రాష్ట్రస్థాయిలో బంగారు పథకం సాధించిన విద్యార్థులు మహమ్మద్ కైఫ్, రబ్బన్ వీరిద్దరూ జాతీయస్థాయి కరాటే పోటీలు అండర్ 14,పంజాబ్ లో, అండర్ 19 హైదరాబాద్ లో జరిగే పోటీలకు ఎంపికైనారు. గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు,వ్యాయామ ఉపాధ్యాయులు, చేతుల మీదుగా మెడల్స్ ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు, విజయాన్ని కారుకులై న మాస్టర్ షాకీర్ కి అభినందనలు తెలియజేశారు.

కదిరి నూతన మున్సిపల్ వైఎస్ఆర్సీపీ కౌన్సిలర్ల కి శుభాకాంక్షలు తెలిపిన కదిరి వైస్సార్సీపీ సమన్వయ కర్త బియస్. మక్బుల్



కదిరి, నవంబర్ 23(విజన్ ఆంధ్ర ప్రతినిధి)

కదిరి మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన 17 వైఎస్ఆర్సీపీ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసిన వైస్సార్సీపీ కౌన్సిలర్ లకు,, కదిరి వైస్సార్సీపీ సమన్వయ కర్త బియస్. మక్బుల్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేశారు.
ఈ సందర్భంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్ కదిరి వైస్సార్సీపీ సమన్వయ కర్త బియస్. మక్బుల్ మాట్లాడుతూ ముందుగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి కదిరి ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని గౌరవిస్తూ, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలని నూతన కౌన్సిలర్లకు ఆకాంక్షించారు. వార్డుల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.
ప్రమాణ స్వీకారంతో ప్రారంభమయ్యే నూతన బాధ్యతలను ప్రజా సంక్షేమానికి అంకితం చేయాలని, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ప్రజల తరఫున తమ గళాన్ని వినిపించాలని మక్బుల్ పేర్కొన్నారు.
అలాగే 2029 లో జగనన్న కు ముఖ్య మంత్రి ని చేసుకొనే విధంగా పాటుపడాలని ఆకాంక్షించారు.

శివాలయం లో కార్తీక దీపాలు





కదిరి, నవంబర్ 23(విజన్ ఆంధ్ర విలేకరి)

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నకు అనుబంధ ఆలయమైన శివాలయంలో కార్తీక సోమవారం సందర్భంగా శివాలయంలో ఆలయంలో భక్తుల రద్దీ, అలాగే దీపాలు వెలిగించి స్వామి వారి అనుగ్రహం పొందుతున్న భక్తులు.

సత్యసాయి బాబా జయంతోత్సవానికి కేరళ ముఖ్యమంత్రి.. పుట్టపర్తిలో వీడీ సతీశన్ సందడి!



- ప్రత్యేక విమానంలో విచ్చేసిన కేరళ సీఎం..

విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి
- జయంతోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక విమానంలో తిరుగు ప్రయాణం



పుట్టపర్తి రూరల్ , నవంబర్ 23, (విజన్ ఆంధ్ర విలేకరి)

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతోత్సవ వేడుకలు పుట్టపర్తిలో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో పాల్గొనేందుకు కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్ సోమవారం ఉదయం పుట్టపర్తికి విచ్చేశారు. ఉదయం 8:18 గంటలకు ప్రత్యేక విమానంలో పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ తదితరులు విమానాశ్రయంలో కేరళ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బయలుదేరారు.

- ఆధ్యాత్మిక వేడుకలకు ప్రముఖుల తాకిడి

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతిని పురస్కరించుకొని ప్రశాంతి నిలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు, వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సత్యసాయి బాబా సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక బోధనలు దేశవిదేశాల్లో ఎంతోమందికి స్ఫూర్తినిస్తున్న నేపథ్యంలో జయంతోత్సవాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలో కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్ పుట్టపర్తి పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

- 10:50 గంటలకు ప్రత్యేక విమానంలో తిరుగు ప్రయాణం

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్ తిరుగు ప్రయాణమయ్యారు. ఉదయం 10:40 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న ఆయన 10:50 గంటలకు ప్రత్యేక విమానంలో కేరళకు బయలుదేరారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ తదితరులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఉదయం పుట్టపర్తికి చేరుకొని జయంతోత్సవంలో పాల్గొని తిరిగి వెళ్లే వరకు కేరళ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అధికారులు అవసరమైన ఏర్పాట్లు సమన్వయంతో నిర్వహించారు.

ప్రతి దుకాణంలో ధరల పట్టిక, స్టాక్ వివరాలు ప్రదర్శించాల్సిందే

- కిలో రూ. 49కే BPT, రూ. 50కే KNM/RNR 'ధరణి బియ్యం' లభ్యం
- అధిక ధరలకు విక్రయిస్తే 08555-288566 కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయండి
- జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

పుట్టపర్తి, నవంబర్ 23(విజన్ ఆంధ్ర ప్రతినిధి)

శ్రీ సత్యసాయి జిల్లా పప్పు ధాన్యాలు, బియ్యం నిల్వలు వివరాల నమోదు తప్పని సరిగా చేయాలి అని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ ఆదేశించిరు. పప్పు ధాన్యాలు, బియ్యం నిల్వలు వివరాల నమోదు తప్పని సరి G.O.MS.No.18 Dated: 20.11.2026 వ తేదీ మేరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు పప్పు ధాన్యాలు, బియ్యం నిల్వలు వివరాలు తప్పని సరి నమోదు చేయాలని ఆదేశించియున్నారు. సదరు ఆదేశముల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా నందు గల ప్రతి సూపర్ మార్కెట్ వారు, హోల్ సెల్లర్స్, రిటైల్లర్స్ మరియు చిన్న దుకాణాల వారికి ఈ కంట్రోల్ ఆర్డర్ వర్తింపబడుతుంది.
కావున పైన తెల్పిన వారు అందరూ కూడా జిల్లా పౌర సరఫరాల కార్యాలయం నందు మరియు తహశీల్దారు వారి కార్యాలయం నందు మీ దుకాణం యొక్క నమోదు అర్జీ (రిజిస్ట్రేషన్ సర్టిఫికేషన్) ను నమోదు చేసుకొని ప్రతి షాప్ నందు ప్రదర్శించవలెను.దీనికి 2 నుండి 3 రోజుల లోపల నమోదు చేసుకొనవలెను. లేని యెడల సంబంధిత దుకాణం యజమానుల పై క్రమశిక్షణ చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.ప్రతి హోల్ సేల్ మరియు రిటైల్ దుకాణం నందు ధరల పట్టిక మరియు స్టాక్ వివరములు రకము వారీగా పట్టిక ప్రదర్శించవలెను. అట్లు ప్రదర్శన చేయని యెడల ఉన్నత అధికారుల తనిఖీ సమయములో మీ పై చట్ట పరమైన కేసులు నమోదు చేయబడును.
పుట్టపర్తి సత్య సాయి జిల్లా నందలి ప్రజానీకమునకు తెలియజేయడము ఏమనగా ప్రస్తుతం గౌరవ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తక్కువ ధరకే "ధరణి బియ్యం" సన్న బియ్యం అమ్మకము సత్య సాయి జిల్లా నందు ధర్మవరం, హిందూపురం, కదిరి, మడకశిర, పెనుకొండ మరియు పుట్టపర్తి ప్రత్యేక కేంద్రములను ఏర్పాటు చేయడం జరిగినది.సదరు బియ్యం రకము మరియు వాటి ప్రభుత్వ ధరలు క్రింద తేల్పిన మేరకు గలవు.
1. KNM/RNR బియ్యం కిలో రూ. 50/-
2. BPT బియ్యం కిలో రూ. 49/-

ఇప్పటి వరకు పైన తెల్పిన ధరణి బియ్యం రెండు రకాల మొత్తం అమ్మకాలు సత్య సాయి జిల్లా నందు 1,328.86 క్వింటాలు జరిగినవి. కావున సదరు అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడమైనది.
వ్యాపారులకు బియ్యం గరిష్ట రిటైల్ విక్రయ ధరల సూచన
శ్రీ సత్యసాయి జిల్లా నందలి ప్రతి సూపర్ మార్కెట్ వారు, హోల్ సెల్లర్స్, రిటైల్లర్స్ మరియు చిన్న దుకాణాల వారికి తెలియజేయడము ఏమనగా క్రింద తెల్పిన ప్రభుత్వ ధరలకు మాత్రమే మీరు విక్రయము చేయవలసివుంటుంది. సదరు ధరల వివరాలు క్రింది విధముగా గలవు ఒక సారి గమనించగలరు:
1. BPT-3291 (Sona) Rs. 66 per kg (కిలో రూ. 66)
2. BPT-5204 (Samba) Rs. 66 per kg (కిలో రూ. 66)
3. KNM Rs. 66 per kg (కిలో రూ. 66)
4. HMT Rs. 76 per kg (కిలో రూ. 76)
5. RNR Rs. 76 per kg (కిలో రూ. 76)
6. Jai Sriram Rs. 82 per kg (కిలో రూ. 82)
7. MTU Common Varieties Rs. 47 per kg (కిలో రూ. 47)

పైన తెల్పిన ప్రభుత్వ ధరలకు కాకుండా మీరు అధిక ధరలకు పైన తెల్పిన బియ్యం విక్రయించినట్లు ఏమైనా ఫిర్యాదులు వచ్చిన యెడల మీ పై చట్ట పరమైన చర్యలు తీసుకొనగలమని ఆదేశించడమైనది.
వినియోగదారులు ఎవరైనా పైన తెల్పిన బియ్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఫిర్యాదు చేయుటకు జిల్లా పౌర సరఫరాల కార్యాలయం, పుట్టపర్తి వారి కంట్రోల్ రూమ్ నెం: 08555-288566 నెంబరుకు ఫిర్యాదు చేయవలెను.
ఈ ధరల పట్టికను హోల్సేల్, రిటైలర్ బజార్ ప్రతి దుకాణంలో స్టాక్ వివరాలు ప్రదర్శించాల్సిందే.

ముసాయిదా ఓటర్ల జాబితా లో పేర్లు లేని అర్హులైన ఓటర్లకు భారత ఎన్నికల సంఘం మరో కీలక అవకాశం

పుట్టపర్తి, నవంబర్ 23(విజన్ ఆంధ్ర ప్రతినిధి)

ప్రత్యేక సమగ్ర సవరణ (Special Intensive Revision - SIR) ప్రక్రియ సమయంలో చిరునామాలలో అందుబాటులో ఉన్నప్పటికీ పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు జాబితా నుండి తొలగించబడ్డాయంటూ మీడియాలో వస్తున్న కథనాలు మరియు వివిధ రాజకీయ పార్టీల ఆందోళనల నేపథ్యంలో, అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కును కోల్పోకూడదనే సదుద్దేశంతో భారత ఎన్నికల సంఘం (ECI) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (CEO) వివేక్ యాదవ్ ఈ రోజు మధ్యాహ్నం 4.00 గంటలకు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తగు మార్గదర్శకాలు జారీ చేశారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పుట్టపర్తిలోని జిల్లా కలెక్టరేట్ నుండి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, డిఆర్ఓ కొండయ్య పాల్గొన్నారు.
అనంతరం జిల్లా ప్రజలు మరియు ఓటర్ల అవగాహన నిమిత్తం జిల్లా కలెక్టర్ ఈ క్రింది వివరాలను ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. SIR ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారమ్‌లు తిరిగి సమర్పించనందువల్ల, 31.07.2026న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చబడని వారిని ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్ లేదా డూప్లికేట్ (ASDD) ఓటర్లుగా గుర్తించడం జరిగింది. వీరందరికీ 22.12.2026న ప్రచురితమయ్యే తుది ఓటర్ల జాబితా లో తమ పేర్లను మళ్లీ చేర్చుకునేందుకు ఎన్నికల సంఘం మరొక సువర్ణావకాశం కల్పించింది.తొలగించబడిన ఓటర్ల జాబితాలు జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లు, గ్రామ పంచాయతీ,మున్సిపల్ కార్యాలయాలు, ERO/AERO కార్యాలయాలతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (CEO) అధికారిక వెబ్‌సైట్ (www.ceoandhra.nic.in) లో అందుబాటులో ఉంచబడ్డాయి.
ఈ ఓటర్ల కోసం ఎన్యూమరేషన్ ఫారమ్‌లు (EF) మళ్లీ ముద్రించబడి, బూత్ స్థాయి అధికారుల (BLO) ద్వారా నేరుగా (భౌతికంగా) ఇంటింటికీ లేదా వాట్సాప్, ఈ-మెయిల్, SMS ద్వారా పంపిణీ చేయబడతాయి.
ఓటర్లు తమ ప్రస్తుత EPIC (ఓటరు గుర్తింపు కార్డు) నంబర్‌ను ఉపయోగించి ECI వెబ్‌సైట్ లేదా ECINET మొబైల్ యాప్ ద్వారా కూడా స్వయంగా ఫారమ్‌లను డౌన్‌లోడ్ చేసుకుని పూరించవచ్చు.
గతంలో ఉన్న చిరునామాలోనే నివసిస్తున్న ఓటర్లు సరిగ్గా పూరించిన ఎన్యూమరేషన్ ఫారమ్ (అనుబంధం-A) తో పాటు స్టేట్‌మెంట్ (అనుబంధం-B) ను ఓటరు సంతకంతో సంబంధిత ERO, AERO లేదా BLO కి స్వయంగా గానీ, కుటుంబ సభ్యుల ద్వారా గానీ సమర్పించాలి. లేదా e-sign ఉపయోగించి ECINET యాప్/వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా సమర్పించవచ్చు.
రాష్ట్ర పరిధిలోనే ఒక చోటు నుండి మరొక చోటుకు నివాసం మారిన ఓటర్లు ప్రత్యేకంగా ఫారమ్-8 సమర్పించాల్సిన అవసరం లేదు. వీరు ఎన్యూమరేషన్ ఫారమ్ (అనుబంధం-A) తో పాటు స్టేట్‌మెంట్ (అనుబంధం-C) మరియు చెల్లుబాటు అయ్యే కొత్త చిరునామా రుజువును తమ కొత్త అసెంబ్లీ నియోజకవర్గ ERO/AERO కార్యాలయంలో సమర్పించాలి.
ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ మరియు స్వీకరణ ప్రక్రియ



30.11.2026 వరకు మాత్రమే జరుగుతుంది.అధికారులు దరఖాస్తులను పరిశీలించి ఆమోదించిన తర్వాత, ఓటర్ల పాత EPIC నంబర్ యథాతథంగా ఉంచబడి, 22.12.2026న ప్రచురించే తుది ఓటర్ల జాబితాలో వారి పేర్లు తిరిగి నమోదు చేయబడతాయి.SIR సమయంలో కొత్తగా ఓటు నమోదు కోసం ఇప్పటికే ఫారమ్-6 సమర్పించిన ఓటర్లు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు.మరిన్ని వివరాల కోసం లేదా సందేహాల నివృత్తి కోసం ECI వెబ్‌సైట్ లేదా యాప్‌లోని "Book a Call with BLO" ఫీచర్‌ను వినియోగించుకోవచ్చు.
కావున, శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలందరూ ముసాయిదా జాబితాలో తమ పేర్లను సరిచూసుకుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు గడువు లోపు ఫారమ్‌లను సమర్పించి తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కార్తీక దీపోత్సవం గుంటూరులో నేడే

గుంటూరు, నవంబర్ 23(విజన్ ఆంధ్ర విలేకరి)

మంగళవారం సాయంత్రం గుంటూరులో ఈటీవీ వారి కార్తీక దీపోత్సవం జరుగును.. అడ్రస్.. గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి ఆఫీస్ పక్కన గౌండ్ లో... పాత విజయలక్ష్మి థియేటర్ పక్కన ఉన్న మైత్రి మాల్ ప్రక్కన జ్యోతిర్మయి ప్రాపర్టీస్ వారి ఖాళీ స్థలంలో జరుగుతుంది. ఐ టి సి - మస్తాన్ దర్గా రోడ్డు... జిటి రోడ్డు, గుంటూరు సిటీ... కావున మహిళలు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా, ఆ పరమశివుని ఆశీస్సులు, కార్తీక దామోదరుడి ఆశీస్సులు పొందవలసిందిగా కోరుకుంటున్నాము. ఎంట్రీ పాసులు స్థానిక గ్రౌండ్ వద్ద లభిస్తాయి.. ఈటీవీ వారు మంగళవారం ఉదయం 11గం. ల నుంచి ఉచితంగా ఎంట్రీ పాసులు పరిమితంగా అందజేస్తారు.. ఈ పాస్ లు ఉన్న వారికి మాత్రమే ప్రవేశం ఉంటుందని బ్రాహ్మణ చైతన్య వేదిక ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మహిళలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

విజయవాడ, నవంబర్ 23(విజన్ ఆంధ్ర ప్రతినిధి)

మహిళలపై హింసను అరికట్టడం, మహిళల హక్కుల పరిరక్షణ, సమాజంలో అవగాహన కల్పించడం అనే లక్ష్యంతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన కేంద్రం, ధర్మపీఠం సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. 24 నవంబర్ 2026, మంగళవారం సమయం: ఉదయం 10:30 గంటలకు
వేదిక: డా. వేణుగోపాల్ రెడ్డి సెమినార్ హాల్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు నందు నిర్వహించడం జరుగుతుంది.

కంచికచర్ల అభివృద్ధికి మలుపు.. గణేష్ గెలుపు

: జడ్పీటీసీ సభ్యుడు ఏడుకొండలు

- 18, 19, 20 వార్డుల్లో కూటమి అభ్యర్థుల విస్తృత ప్రచారం

కంచికచర్ల, నవంబర్ 23: విజన్ ఆంధ్ర



కంచికచర్ల గ్రామ అభివృద్ధికి నూతన దిశానిర్దేశం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గూడవల్లి గణేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కంచికచర్ల మండల జడ్పీటీసీ సభ్యుడు మోరకొండ ఏడుకొండలు, గద్దె కీర్తి (గద్దె ప్రసాద్ కుమార్తె) ప్రజలకు విజ్ఞప్తి చేశారు.నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, స్థానిక మార్కెట్ యార్డు చైర్మన్ కోగంటి బాబు ఆశీస్సులతో ప్రజాసేవే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థి గూడవల్లి గణేష్ ప్రజల ముందుకు వచ్చారని వారు పేర్కొన్నారు.సోమవారం 18, 19, 20 వార్డుల్లో సర్పంచ్ అభ్యర్థి గూడవల్లి గణేష్‌తో కలిసి జడ్పీటీసీ సభ్యుడు మోరకొండ ఏడుకొండలు, గద్దె కీర్తి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కంచికచర్ల అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి గూడవల్లి గణేష్ మాట్లాడుతూ, తనకు సర్పంచిగా అవకాశం కల్పిస్తే కంచికచర్ల గ్రామ రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తానని, గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని భరోసా కల్పించారు. అనంతరం ప్రతి ఒక్కరిని కలిసి తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ప్రచార కార్యక్రమం ప్రారంభానికి ముందు గూడవల్లి గణేష్ తన తల్లి పాదాలకు నమస్కరించి ఆశీస్సులు తీసుకోవడం పలువురిని ఆకట్టుకుంది. ప్రచారానికి వచ్చిన కూటమి నాయకులు, జడ్పీటీసీ సభ్యులు, అభ్యర్థులకు ఆయా వార్డుల్లో ప్రజలు పూలవర్షంతో స్వాగతం పలికారు. మహిళలు పెద్ద సంఖ్యలో హారతులు ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. దీంతో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది.ఈ కార్యక్రమంలో గుర్రం రామకృష్ణ, టౌన్ పార్టీ అధ్యక్షుడు వేమా కిషోర్, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు గుత్త ఓంకార్, విజయవాడ పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షుడు వేమా వెంకటరావు, ఎంపీటీసీ సభ్యుడు ఓర్సు నరసింహారావు, మాజీ సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు, మార్కెట్ యార్డు డైరెక్టర్ రొంపిచర్ల శ్యాము, యూనిట్ ఇన్‌చార్జి కోపూరు ఫణివాసు, బర్రె శంకరరావు, మేడిద శ్రీనివాసరావు, యాదాల శ్రీనివాసరావు, పఠాన్ బాజీ ఖాన్, పరాల శ్రీనివాసరావు, తాళ్లపల్లి వెంకట్రావు, శేషం ముత్తయ్య, దాసరి రాము, గ్రంధి దుర్గారావు, షేక్ హుస్సేన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల ఆశీస్సులే బలంగా.. నాగమణి ఇంటింటి ప్రచారం



పెనుగంచిప్రోలు, నవంబర్ 23

విజన్ ఆంధ్ర

వైసీపీ నాయకులు, వార్డు అభ్యర్థులతో ఇంటింటి ప్రచారం.. ఓటర్ల మద్దతు కోరిన నాగమణిపెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంటోంది. సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు ప్రజల్లోకి వెళ్తూ ఓటర్ల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉట్లా నాగమణి నాగేశ్వరరావు సోమవారం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తన్నీరు నాగేశ్వరరావు నేతృత్వంలో బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఉట్లా నాగమణి, 11వ వార్డు అభ్యర్థి చేణి ఆంజనేయులు, 10వ వార్డు అభ్యర్థి సముద్రాల కృష్ణకుమారి, 12వ వార్డు అభ్యర్థి వీర్ల నరసింహారావులతో కలిసి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరిస్తూ తమ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఉట్లా నాగమణి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటూ, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామస్తులందరూ తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రచార కార్యక్రమంలో ఏపీ మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేణి కుమారి, ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు చేణి రాంబాబు, వైసీపీ గ్రామ అధ్యక్షుడు గుడిమెట్ల శంకర్, మాజీ వార్డు సభ్యురాలు చేణి సునీత, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ సముద్రాల లక్ష్మణ్, మాజీ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బాడిశ పాపారావు, సీపీఎం నాయకులు సముద్రాల కొండలు, మల్లీ బోయిన హనుమంతరావు, గోపయ్య, చేణి వెంకన్న, చేణి నరసింహారావు, చేణి గోపి, సముద్రాల ఆంజనేయులు, చేణి శ్రీనివాసరావు, తీగల కృష్ణ, లాజరు, ఆనంద్ బాబు తదితర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.

ఓబులవారిపల్లె పంచాయతీ బరిలో దాసిరెడ్డి గీత దూకుడు..

ఇంటింటా ప్రచారంతో ఊపందుకున్న ఎన్నికల వేడి

రైల్వే కోడూరు, నవంబరు 23

విజన్ ఆంధ్ర



ఓబులవారిపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల సమరం రోజురోజుకూ రసవత్తరంగా మారుతోంది. ప్రధాన అభ్యర్థుల మధ్య నువ్వానేనా అన్నట్టుగా పోటాపోటీ వాతావరణం నెలకొనడంతో గ్రామంలో రాజకీయ వేడి రాజుకుంది. ఈ క్రమంలో సర్పంచ్ అభ్యర్థి దాసిరెడ్డి గీత ప్రచారంలో వేగం పెంచి దూసుకుపోతున్నారు. పెద్ద ఎత్తున అనుచరులు, అభిమానులు, మద్దతుదారులతో కలిసి ఆమె గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. గ్రామంలోని ప్రతి వీధిలో పర్యటిస్తూ, తనకు ఒక్క అవకాశం ఇస్తే పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని భరోసా ఇస్తున్నారు. కేవలం పదవి కోసం కాకుండా గ్రామస్థులకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతోనే ఎన్నికల బరిలో నిలిచానని ఆమె వివరిస్తున్నారు. దాసిరెడ్డి గీతకు లభిస్తున్న ఆదరణ, ప్రచారంలో కనిపిస్తున్న జనసమీకరణతో గ్రామంలో ఆమె గెలుపు అవకాశాలపై జోరుగా చర్చ సాగుతోంది. ఎటు చూసినా ఆమె ప్రచార సందడి, మద్దతుదారుల కోలాహలం కనిపిస్తుండటంతో పంచాయతీ పోరు మరింత ఆసక్తికరంగా మారింది. ఈ ప్రచారంలో ఓజీ పాపిరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, చంగల్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, జె. మల్లికార్జున, మణి, అమర్నాథ్ రెడ్డి, జమీర్ అక్బర్ భాష, షేక్ కైఫ్, సురేంద్ర, టి. జై రామ్ రెడ్డి, మౌలానా తదితరులతో పాటు భారీ సంఖ్యలో గ్రామస్థులు, మద్దతుదారులు పాల్గొని గీతకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.మొత్తానికి ఓబులవారిపల్లె పంచాయతీ ఎన్నికల క్షేత్రంలో దాసిరెడ్డి గీత ప్రచార జోరు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఓటర్ల నాడి ఎటువైపు ఉందో, విజయం ఎవరిని వరిస్తుందో తుది ఫలితాలే తేల్చనున్నాయి.

ఓబులవారిపల్లె పోరులో వేడెక్కిన రాజకీయం..

నూక పాపు రమాదేవి ముమ్మర ప్రచారం



రైల్వే కోడూరు, నవంబరు 23

విజన్ ఆంధ్ర

రైల్వే కోడూరు నియోజకవర్గంఓబులవారిపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోరు రోజురోజుకూ ఉత్కంఠభరితంగా మారుతోంది. సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన నూక పాపు రమాదేవి భారీ సంఖ్యలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు.గ్రామంలోని ప్రతి వీధి, వాడల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను నేరుగా కలిసి తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ఆమె వెంట పెద్ద ఎత్తున మద్దతుదారులు కదం తొక్కుతుండటంతో గ్రామంలో ఎన్నికల కోలాహలం నెలకొంది. మరోవైపు నూక పాపు జైపాల్ రెడ్డి వైపు కూడా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో మొగ్గు చూపుతున్నట్లు స్థానికంగా జోరుగా చర్చ



సాగుతోంది. దీంతో పంచాయతీ బరిలో పోటీ మరింత రసవత్తరంగా మారింది. అభ్యర్థులు తమ అనుచర గణంతో ఇంటింటా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.ఎవరి ప్రచారానికి ప్రజల నుంచి ఏ స్థాయిలో ఆదరణ లభిస్తోంది? ఓటర్లు ఎవరికి పట్టం కట్టనున్నారు? అన్న అంశాలపై గ్రామ కూడళ్లలో ఆసక్తికరమైన చర్చలు నడుస్తున్నాయి. అయితే ప్రచారంలో కనిపిస్తున్న జనసమీకరణే గెలుపునకు ఏకైక కొలమానం కాదని, అంతిమంగా ఓటర్ల మౌన విప్లవమే అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయించనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నెల 26వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు వెలువడనున్న ఫలితాలతో ఓబులవారిపల్లె రాజకీయ ఉత్కంఠకు తెరపడనుంది. అప్పటివరకు అభ్యర్థుల ప్రచార జోరు, గెలుపు ఓటములపై అంచనాలు కొనసాగనున్నాయి.

ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని నాగాలయంలో ప్రత్యేక పూజలు



విజన్ ఆంధ్ర రాయికల్ నవంబర్ 23:

కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా కొత్తపేటలోని శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ దానవేని రామ్ యాదవ్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు చెరుకు రాజేశ్వర శర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులతో పాటు కొత్తపేట, వడ్డెర కాలనీ సర్పంచులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

మునగాల గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యం

నండ్యాల ప్రతినిధి విజన్ ఆంధ్ర

నవంబర్ 23:



మునగాల గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యమని గ్రామ వైఎస్ఆర్సిపి నాయకుడు లోకేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి, వైఎస్ఆర్సిపి సర్పంచ్ అభ్యర్థి నక్క జయమ్మ అన్నారు. సోమవారం గ్రామంలోని పలు విధుల వెంట ప్రచారాన్ని ముమ్మరంగా చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకుడు లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మునగాల గ్రామ ఓటర్లు మంచం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి నక్క జయమ్మ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. గ్రామంలో తన సొంత నిధులతో అనేక అభివృద్ధి పనులు చేశానని అన్నారు. గ్రామంలో మంచినీటి సౌకర్యం సిసి రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులు చేసేందుకు సర్పంచ్ అభ్యర్థి నక్క జయమ్మ కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

26వ వార్డు కౌన్సిలర్‌గా విజయం సాధించిన

సూరేపల్లి వెంకటేశ్వర్లుకు కుందూరు నాగార్జున రెడ్డి అభినందనలు



గిద్దలూరు, నవంబర్ 23 విజన్ ఆంధ్ర

గిద్దలూరు రాజకీయాల్లో ప్రజా తీర్పుతో వైఎస్సార్‌సీపీ తరఫున 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా విజయం సాధించిన శ్రీ సూరేపల్లి వెంకటేశ్వర్లు (కన్నా)ను కుందూరు నాగార్జున రెడ్డి మర్యాదపూర్వకంగా సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

25వ వార్డులో వైఎస్సార్‌సీపీ ప్రచార హోరు..

ఇంటింటికీ వెళ్లి ప్రజల మద్దతు కోరిన అన్నా కృష్ణచైతన్య!



పొదిలి, నవంబర్ 23 విజన్ ఆంధ్ర

పొదిలి నగర పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 25వ వార్డు బెస్తపాలెంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి వీధి, ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. పొదిలి నగర పంచాయతీ అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల సాధన కోసం చైర్మన్ అభ్యర్థి కామూనూరి వెంకటరావుతో పాటు 28 మంది కౌన్సిలర్ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కృష్ణచైతన్య ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. ఆయన పర్యటనతో 25వ వార్డు బెస్తపాలెంలో ఎన్నికల సందడి నెలకొంది. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహాదేవపురంలో కత్తెర గర్జన, ప్రత్యర్థులకు చెమటలు

టిడిపి సర్పంచ్ అభ్యర్థి వెంకట రత్నమ్మ ప్రచారం జోరు...

శిరివెళ్ల: మహాదేవపురం విజన్ ఆంధ్ర



(మహాదేవపురం) మండల పరిధిలోని గ్రామ పంచాయితీ తెలుగుదేశం పార్టీ మద్దతు సర్పంచ్ అభ్యర్థి వెంకట రత్నమ్మ పచ్చర్ల గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని ప్రతి వీధిలో పర్యటించి, ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి కత్తెర గుర్తుకు ఓటు వేసి వేయించి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.

గ్రామ అభివృద్ధే లక్ష్యమాని సమస్యల పరిష్కారంతో పాటు పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ నెల 26వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో గ్రామ నాయకులు, ఎంపీటీసీ మధు , రేచర్ల నాగేంద్ర, చిన్న, రిజ్వాన్, కోటిలింగం, విక్టర్, వీరస్వామి, మాపిరా,కార్యకర్తలు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
మంగళవారం 24-11-2026

కమ్యూనిస్టులతో

జగన్ దోస్తి

విజయవాడ, నవంబరు 23 విజన్ ఆంధ్ర

వైసీపీ అధినేత వైఎస్ జగన్ వచ్చే ఎన్నికల్లో కూటమితో వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనపడుతుంది. ప్రధానంగా కమ్యునిస్టు పార్టీలతో ఆయన కలిసి నడిచే అవకాశముంది. కమ్యునిస్టులతో పెద్దగా ఓటు బ్యాంకు లేకపోయినప్పటికీ 2029 ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద బలంగా నిలబడేందుకు, అధికార పార్టీపై పోరాడేందుకు వామపక్ష పార్టీల సహకారం అవసరమని జగన్ గుర్తించినట్లు కనపడుతుంది. ఇప్పటికే కొంత సీపీఐకి దగ్గరయ్యారు. సీపీఎంతో కూడా కలసి నడిచేందుకు ఆయన సిద్ధమవుతున్నారని సమాచారం. పొత్తులో భాగంగా వారికి పెద్దగా పెద్ద సంఖ్యలో సీట్లు ఇవ్వాల్సిన అవసరం ఉండదు. అలాగే అధికారంలో ఉన్న కూటమిపై క్షేత్రస్థాయి పోరాటంలోనూ, విమర్శల విషయంలోనూ తనకు అండగా నిలుస్తారని జగన్ భావిస్తున్నారు. అందుకే తొలి అడుగులో కాకినాడ కార్పొరేషన్ లో సీపీఐ తో పొత్తు పెట్టుకోవడంతో రానున్న ఎన్నికల్లోనూ కామ్రేడ్లతో నడుస్తారన్న విషయం స్పష్టమయింది.రాజకీయాలు చూడండి 2029 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి వైసీపీ మరియు కమ్యూనిస్టు పార్టీల మధ్య పొత్తుపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడకపోయినాసానుకూల వాతావరణం నెలకొని ఉందన్న అభిప్రాయం పార్టీ నేతల్లోనూ వ్యక్తమవుతుంది. అయితే, ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఇరు పార్టీల మధ్య రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సహకారం అందుకోవడంతో ఈ చర్చ మొదలయింది. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల మరియు మున్సిపల్ ఎన్నికల్లో అధికార కూటమిని ఎదుర్కొనేందుకు వైఎస్సార్‌సీపీ మరియు సీపీఐ పరస్పర అవగాహనతో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాయి. కొన్ని ప్రాంతాల్లో సీపీఎం తో కూడా స్థానిక స్థాయిలో సర్దుబాట్లు చేసుకున్నట్లు వార్తలు రావడంతో కామ్రేడ్లతో ఫ్యాన్ పార్టీ బంధం బలపడినట్లు కనపడుతుందన్నది వాస్తవమనే చెప్పాలి. రాజకీయాలు చూడండికమ్యూనిస్టు నేతల షరతులు 2029 సార్వత్రిక ఎన్నికల్లో పొత్తు గురించి కమ్యూనిస్టు నేతలు స్పష్టమైన వైఖరిని వ్యక్తం చేస్తున్నారు. వైఎస్ జగన్ బీజేపీకి వ్యతిరేకంగా బహిరంగంగా నిలిస్తేనే భవిష్యత్తులో కమ్యూనిస్టులతో పొత్తుకు అవకాశం ఉంటుందని సీపీఐ నేతలు పేర్కొంటున్నారు. అయితే ఆ విషయంలోనే జగన్ కొంత స్పష్టత ఇవ్వాల్సి ఉంది. కాంగ్రెస్ తో జాతీయ స్థాయిలో పొత్తులో ఉండకపోయినా, బీజేపీకి బయట నుంచి కూడా మద్దతు ఇవ్వబోమని ప్రకటిస్తేనే రాష్ట్రంలోని కమ్యునిస్టు పార్టీలు ఆయనతో జత కడతాయి. లేకుండా అవి ఒంటరిపోరాటం చేస్తాయని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ప్రస్తుతానికి రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటంలో కలసి నడవనున్నాయని అర్థమవుతుంది సెప్టెంబర్ లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, జాతీయ కార్యవర్గ సభ్యుడు కె. రామకృష్ణ తదితరులు తాడేపల్లిలో వైఎస్ జగన్‌ను కలిసి కరువు పరిస్థితులు, డీఎస్సీ నియామకాల అంశాలపై ఉమ్మడి పోరాటానికి ఆహ్వానించారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేసిన వైసీపీ, 2029 ఎన్నికల్లో కమ్యూనిస్టులతో పూర్తిస్థాయి పొత్తు పెట్టుకుంటుందా లేదా అనేది రాబోయే రోజుల్లో జగన్ తీసుకునే జాతీయ రాజకీయ నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది

యువతకు పట్టం కట్టిన టీడీపీ

అనంతపురం, నవంబరు 23, విజన్ ఆంధ్ర

ఆంధ్రప్రదేశ్‌లో మండల పరిషత్ , జిల్లా పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవుల ఎంపికలో తెలుగుదేశం పార్టీ అనుసరించిన వ్యూహం ఆ పార్టీ భవిష్యత్ నాయకత్వ పునాదులను ఎంత జాగ్రత్తగా నిర్మించుకుంటుందో స్పష్టమవుతోంది. ముఖ్యంగా జెడ్పీ ఛైర్మన్ జాబితాలో పరిటాల శ్రీరామ్ , చింతమనేని సాయి నవ్యశ్రీ , మజ్జి సిరి సహస్ర , సుగవాసి ప్రసాద్ బాబు వంటి రాజకీయ వారసుల పేర్లు ఉండటంతో?టీడీపీ కేవలం వారసులకే పెద్దపీట వేసిందనే ప్రచారం మీడియా, సోషల్ మీడియా వేదికలపై జోరుగా సాగింది. ప్రధాన స్రవంతి మీడియాకు, సామాన్య ప్రజలకు రాజకీయ కుటుంబాల పేర్లు సుపరిచితం కావడంతో సహజంగానే వారికే ఎక్కువ కవరేజ్ లభించింది. కానీ, రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ గెలుచుకున్న 22 జెడ్పీ ఛైర్మన్ స్థానాలు, 533 ఎంపీపీ అధ్యక్ష పదవుల పూర్తి జాబితాను నిశితంగా పరిశీలిస్తే, అసలు వాస్తవం అందుకు పూర్తి భిన్నంగా ఉందని స్పష్టమవుతోంది.నిజానికి, భవిష్యత్ నాయకత్వాన్ని తయారుచేసే క్రమంలో తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఈసారి అత్యంత అనూహ్యంగా,సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ కింది స్థాయి నుంచి కష్టపడి ఎదిగిన సామాన్య కార్యకర్తలకే ఎక్కువ అవకాశాలు కల్పించింది. జెడ్పీ ఛైర్మన్ల జాబితాలోనే తీసుకుంటే?విశాఖపట్నంలో గాడు అలివేణి, పోలవరంలో వంతల రాజేశ్వరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమలో గొల్లపల్లి అమూల్య, ఎన్టీఆర్ జిల్లాలో కోట పుల్లమ్మ, గుంటూరులో ధార అరుణ, బాపట్లలో పుషడపు రోహిణి, ప్రకాశంలో కొక్కిలిగడ్డ ప్రభాకరరావు, కర్నూలులో చూడి ఉలిగయ్య, నంద్యాలలో షేక్ బ్రుహానుద్దీన్, అనంతపురంలో గంజే నాగరాజు, తిరుపతిలో హేమలత, చిత్తూరులో మాదలం శైలజ వంటి పేర్లు బయటి ప్రపంచానికి, రాష్ట్ర స్థాయి మీడియాకు పెద్దగా పరిచయం లేనివే. వీరంతా దశాబ్దాలుగా పార్టీ జెండాను మోస్తూ, స్థానిక సమస్యలపై పోరాడుతూ క్షేత్రస్థాయి నుంచి ఎదిగిన నాయకులు.అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కైవసం చేసుకున్న 533 ఎంపీపీ అధ్యక్ష, 445 ఉపాధ్యక్ష పదవుల్లో దాదాపు 90 శాతానికి పైగా స్థానాలను పూర్తిగా సామాన్య కార్యకర్తలు, బడుగు, బలహీన, మైనారిటీ , గిరిజన వర్గాల నేతలకే అప్పగించారు.కేవలం మూడు నాలుగు జిల్లాల జెడ్పీ పీఠాలలో యువ వారసులకు అవకాశం ఇచ్చినంత మాత్రాన మొత్తం ఎంపిక ప్రక్రియను వారసత్వ రాజకీయాలుగా ముద్ర వేయడం వాస్తవాలను విస్మరించడమే అవుతుంది. పైగా, ఆ వారసులు కూడా క్షేత్రస్థాయిలో జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల తీర్పుతో గెలిచిన తర్వాతే ఆ పదవులకు ఎంపికయ్యారు.రాబోయే పదేళ్ల పాటు పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలంగా నడిపించగల కొత్త తరం నాయకత్వాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఈ ఎంపికలను చేపట్టారు.పేరున్న రాజకీయ కుటుంబాల వారసుల పేర్లు మీడియాలో హైలైట్ అవ్వడం వల్ల సామాన్య కార్యకర్తలకు దక్కిన భారీ ప్రాధాన్యత మరుగున పడిందే తప్ప, క్షేత్రస్థాయిలో మాత్రం పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకూ ఈ స్థానిక ఎన్నికలు ఒక అద్భుతమైన రాజకీయ ఎలివేషన్‌ను అందించాయనడంలో సందేహం లేదు.

టూరిజం ఎట్రాక్షన్ గా విశాఖ

విశాఖపట్టణం, నవంబరు 23, విజన్ ఆంధ్ర

ఏపీలో అందమైన నగరంగా విశాఖ ఉంది. అలాగే ఆర్థిక సాంస్కృతిక రాజధానిగా కూడా ఉంది. విశాఖ ఎన్నో జాతీయ అంతర్జాతీయ సదస్సులకు వేదికగా నిలుస్తోంది. ఆసియా ఖండంలోనే శర వేగంగా అభివృద్ధి చెందుతున్న సిటీగా ఉంది. అలాటి విశాఖను టూరిజం పరంగా కూడా అగ్ర స్థానంలో నిలబెట్టాలని కూటమి ప్రభుత్వం సీరియస్ ఆలోచిస్తోంది. ఈ మేరకు యాక్షన్ ప్లాన్ ని రెడీ చేస్తోంది. టూరిజం వల్ల పెద్ద ఎత్తున ఆదాయాలను సంపాదించే అనేక దేశాలు ఉన్నాయి. అలాగే దేశంలో కూడా అనేక ప్రాంతాలు ఉన్నాయి. ఆ విధంగా విశాఖను తీర్చిదిద్దాలని కూటమి సర్కార్ భావిస్తోంది. విశాఖను పర్యాటకానికి గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలను రూపొందించే పనిలో విశాఖ జిల్లా యంత్రాంగం ప్రస్తుతం ఉంది. కేవలం నగరాన్ని మాత్రమే కాకుండా విశాఖ జిల్లాను దేశంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేసేందుకు పర్యాటక శాఖ, వీఎంఆర్డీఏ అధికారులు సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రస్తుతం విశాఖ జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాల్ని సందర్శిస్తున్న పర్యాటకుల వివరాల్ని ప్రాంతాల వారీగా పర్యాటకుల విభిన్న విభాగాల వారీ విశ్లేషించాలని జిల్లా యంత్రాంగం సంబంధిత శాఖల అధికారులకు సూచించింది. పర్యాటకులు ఏయే ప్రాంతాల నుంచి వస్తున్నారు, వారి ఆసక్తులు, సందర్శన ప్రాధాన్యతలు తదితర అంశాలపై సమగ్ర అధ్యయనం చేసి, అందుకనుగుణంగా పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించేందుకు ప్రణాళికలు రూపొందించేందుకు సిద్ధం అవుతోంది. విశాఖకు టూరిస్టులు పెద్ద ఎత్తున వచ్చేలా వారిని ఆకట్టుకోవాలని కూటమి ప్రభుత్వం చూస్తోంది. దీని కోసం ఏపీటీడీసీతో పాటు ప్రైవేట్ సంస్థలు నిర్వహిస్తున్న పర్యాటక ప్యాకేజీలు, సాహస క్రీడలు, ఇతర పర్యాటక కార్యకలాపాల పూర్తి వివరాల్ని సేకరించి పర్యాటకులకు సులభంగా అందుబాటులో ఉండేలా జీవీఎంసీ, వీఎంఆర్డీఏ అధికారిక వెబ్‌సైట్లలో పొందుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విశాఖ అధికారులకు సూచిస్తున్నారు. పర్యాటకులు తమ పర్యటనలను ముందుగానే ప్రణాళిక చేసుకునేందుకు, అందుబాటులో ఉన్న పర్యాటక సేవలు మరియు కార్యకలాపాలపై సమగ్ర సమాచారం పొందేందుకు వీలవుతుందని భావిస్తున్నారు. విశాఖ జిల్లా పరిధికే పరిమితం కాకుండా చుట్టుపక్కల ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, ప్రకృతి అందాలు, వారసత్వ ప్రదేశాలు, ఆధ్యాత్మిక సాంస్కృతిక కేంద్రాలను కూడా గుర్తించి, వాటిని అనుసంధానం చేస్తూ సమగ్ర పర్యాటక సర్క్యూట్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కూడా ఆలోచిస్తున్నారు. ఈ యాక్షన్ ప్లాన్ అమలు అయితే విశాఖకు పర్యాటకులు పోటెత్తడం ఖాయమని అంటున్నారు.: ఈ క్రమంలో డిసెంబర్ నెలలో విశాఖ ఉత్సవ్‌ను ఘనంగా వైవిధ్యభరితమైన కార్యక్రమాలతో నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈసారి ఉత్సవాల్లో పర్యాటకుల్ని ఆకర్షించేలా సాంస్కృతిక కార్యక్రమాలు, వినోద కార్యక్రమాలు, సాహస క్రీడలు, వివిధ ప్రత్యేక ఆకర్షణలను ఏర్పాటు చేయాలనుకుంటోంది. విశాఖ తీర ప్రాంతంలోని ప్రతి బీచ్‌కు ప్రత్యేక గుర్తింపు కల్పించే విధంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం కూడా యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఉంది. ప్రతి బీచ్‌లో విభిన్నమైన పర్యాటక ఆకర్షణలు, వినోద కార్యక్రమాలు, అడ్వెంచర్ యాక్టివిటీస్, పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా అన్ని బీచ్‌లను ప్రత్యేక పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దాలని జిల్లా యంత్రాంగం సూచిస్తోంది. గోవా, కేరళ రాష్ట్రాల తరహాలో విశాఖ జిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

'హై' సినిమా న్యూ ఏజ్ ఫిల్మ్ మేకింగ్‌తో అద్భుతంగా తీశారు : అనిల్ రావిపూడి



బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడితో కలిసి పలు విజయవంతమైన సినిమాలకు కో-రైటర్‌గా పనిచేసిన ఎస్ కృష్ణ, 'హై' సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమాలో ఆయన ఒక ప్రధాన పాత్రలో కూడా నటిస్తున్నారు. ఇమేజ్‌స్పార్క్ ఎంటర్‌టైన్‌మెంట్, మైరా క్రియేషన్స్ బ్యానర్లపై హరీష్ పెద్ది, ఎస్ కృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నవంబర్ 27న ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా థియేటర్లలో రిలీజ్ కానుంది. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో వివిధ వ్యక్తులు తమకు నచ్చిన ఆనందం, సంతోషం, థ్రిల్ కోసం చేసే ప్రయత్నాలు, ఆ క్రమంలో వారు ఎదుర్కొనే సమస్యలను ఆకట్టుకునేలా చూపించారు.'హై' సినిమా విభిన్నమైన పాత్రలు, వారి వ్యక్తిగత కోరికల చుట్టూ తిరుగుతుంది. లిప్‌స్టిక్ లావణ్య తన జీవితాన్ని ముగించుకోవాలని అనుకుంటుంది. గుడివాడ రాయుడు డబ్బు, మద్యం ద్వారా ఆనందాన్ని వెతుక్కుంటాడు. సఫీనా మాత్రం తన ఆత్మగౌరవాన్ని తిరిగి పొందేందుకు ప్రయత్నిస్తుంది. మరోవైపు ఆమె ప్రేమికుడు హైదర్ ప్రమాదకరమైన బెట్టింగ్స్‌లో థ్రిల్‌ను వెతుక్కుంటాడు. ఇలా ఒకదానితో ఒకటి ముడిపడిన ఈ కథల ద్వారా ఒక్కొక్కరికి 'హై' అంటే ఒక్కో అర్థం ఉంటుందని చూపించారు. చివరికి తప్పుడు మార్గాల్లో వెళ్లడం కంటే సరైన నిర్ణయాలు తీసుకోవడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందనే క్యురియాసిటీ కలిగించేలా ప్రజెంట్ చేశారు.లిప్‌స్టిక్ లావణ్య పాత్రలో అనన్య శర్మ తన ఎనర్జీ, నటనతో ఆకట్టుకున్నారు. మద్యానికి బానిసైన వ్యక్తి పాత్రలో ఎస్ కృష్ణ ఇంటెన్సిటీ చూపించారు. పల్లవి దొర, కృష్ణ కమల్, సాయి కృష్ణ, రేవంత్ (బుల్లిరాజు) తమ పాత్రల్లో చక్కగా నటించారు.మల్లు నాయక్, సునీల్ రెడ్డి సినిమాటోగ్రఫీ ఈ సినిమాకు గ్రిట్టీ విజువల్ టెక్స్చర్‌ను తీసుకొచ్చింది. వికాస బడిస అందించిన మ్యూజిక్ టెన్షన్‌ను మరింత పెంచుతోంది. జీఆర్‌కే సరణ్ రావుల ఎడిటింగ్ చేయగా, వి వెంకట్ యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేశారు. యూత్‌ఫుల్ ఎనర్జీ, ఇంటెన్స్ ఎమోషన్స్, ఆలోచింపజేసే కథనంతో రూపొందిన ఈ సినిమా ట్రైలర్ ప్రేక్షకుల్లో అంచనాలను పెంచుతోంది.ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హిట్ మెషిన్ అనిల్ రావిపూడి హాజరయ్యారు.ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా నేను చూశాను. సాయి చాలా కొత్తగా ప్రయత్నించాడు. న్యూ ఏజ్ ఫిల్మ్ మేకింగ్‌తో జెన్జీ ఆడియన్స్‌కు కనెక్ట్ చేయాలని చాలా బాగా కష్టపడ్డాడు. తను ఇన్ఫ్లూయన్సర్స్ కోసం రిలీజ్‌కు ముందే ఒక షో వేయబోతున్నాడు. తప్పకుండా అది తనకు మంచి రిజల్ట్ ఇస్తుంది. తనకు సక్సెస్ రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సాయి నా స్నేహితుడు. నేను చేస్తున్న సినిమాలకు రచయితగా నన్ను చాలా భరిస్తాడు. నా విషయంలో తనకు ఓపిక ఎక్కువ. తను డైరెక్టర్‌గా, యాక్టర్‌గా ప్రూవ్ చేసుకోవడానికి ఒక మంచి ప్రాజెక్ట్‌తో మీ ముందుకు వచ్చాడు. తను ఎంత కష్టపడ్డాడో నేను చూస్తూ వచ్చాను. ఈ ప్రయాణంలోచాలా నేర్చుకున్నాడు. తనకు ఈ సినిమా చాలా మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. అలాగే మంచి ఫలితం కూడా రావాలని కోరుకుంటున్నాను. సాయి వాళ్ల నాన్నగారికి తను యాక్టర్ కావాలనే కోరిక ఉండేది. చాలాసార్లు తనకు మంచి వేషం ఇవ్వమని నన్ను అడిగారు. కానీ సాయి అప్పుడు సీరియస్‌గా తీసుకోలేదు. నెక్ట్స్ సినిమాలో తనకు మంచి వేషం ఇస్తాను. ఈ సినిమాలో తనలో ఉన్న నటనను చూపించాడు. ఈ సినిమాలో నటీనటుల పెర్ఫార్మెన్స్‌తో పాటు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చాలా నచ్చింది. వికాస్ చాలా మంచి సాంగ్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇచ్చారు. అలాగే డీఓపీతో పాటు మిగతా టెక్నీషియన్స్ అందరూ కూడా ప్రాణం పెట్టి పనిచేశారు. ఇందులో శ్రీనివాస్ గారు చాలా మంచి వేషం చేశారు. తన బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. నవంబర్ 27న రిలీజ్ కాబోతోంది. ఇది చిన్న సినిమా కావచ్చు. కాకపోతే చాలా పెద్ద స్కేల్‌లో తీశారు. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ ఒక కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని నమ్ముతున్నాను. సాయి ఈ సినిమాతో తనకు కచ్చితంగా చాలా పెద్ద హై వస్తుందని నమ్ముతున్నాను.డైరెక్టర్, హీరో ఎస్ కృష్ణ మాట్లాడుతూ.. ఈ సినిమాలో నా క్యారెక్టర్ పేరు గుడివాడ రాయుడు. ఇందులో ఒక డైలాగ్ ఉంటుంది. 'గుడివాడ నుంచి ఎన్టీఆర్ గారు వచ్చారు, ఏఎన్నార్ గారు వచ్చారు, రామోజీరావు గారు వచ్చారు, వీఎస్ఆర్ స్వామి గారు వచ్చారు. వాళ్లు మాట తప్పలేదు.. నేను మాట తప్పను' అని. ఈ డైలాగ్‌ను సినిమాలో పదే పదే చెబుతూ ఉంటాను. ఇందులో నాది కంప్లీట్‌గా ఆల్కహాలిక్ క్యారెక్టర్. కాకపోతే రియల్ లైఫ్‌లో నేను ఎప్పుడూ ఆల్కహాల్ ముట్టుకోలేదు. ఈ సినిమా చూసి ఎవరైనా అచ్చం తాగినవాడిలాగే చేశావంటే అదే నాకు రియల్ హై మూమెంట్. ఈ సినిమాలో నటించిన ఆర్టిస్టులందరూ చాలా రియలిస్టిక్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. అనన్య, సాయి కృష్ణ ఇలా అందరూ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. శ్రీనివాస్ రెడ్డి గారు, అదిరే అభి, అభినవ్ గోమఠం ఇలా అందరూ నా కోసం వచ్చి పనిచేశారు. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత ఎంతోమంది మనసుల్లో స్థానం సంపాదించుకున్ననానే ఆనందం ఉంది. అలాగే అనిల్ గారు కూడా ఇందులో కనిపిస్తారు. అనిల్ గారితో నాకు 20 ఏళ్ల అనుబంధం ఉంది. ఒకే రూమ్‌లో కలిసి ఉండేవాళ్లం. సినిమా కోసం ఎన్నో గొడవలు పడతాం. 'పటాస్' నుంచి కలిసి రైటింగ్ చేస్తున్నాం. నేనేంటో అనిల్‌కు తెలుసు, అనిల్ ఏంటో నాకు తెలుసు. తనతో గొడవ పడటంలో నాకు హై వస్తుంది" (నవ్వుతూ). అనిల్‌లో అసలు బద్ధకం అనేది ఉండదు. తన సక్సెస్ సీక్రెట్ కూడా అదే. ఒక సినిమాను సక్సెస్ చేయడం అంత ఈజీ కాదు. నేను కూడా డైరెక్టర్‌ని కాబట్టి అది నాకు తెలుసు. నేను యాక్టర్ కావడం మా నాన్న గారి కల. నేను డైరెక్షన్ చేస్తున్న సినిమాకు నన్ను ఒక పాత్ర చేయమని అనిల్ నన్ను బూస్ట్ చేశాడు. మా నాన్నగారి కల ఈ సినిమా ద్వారా తీరుతుంది. ఈ సినిమాను అందరూ చూసి ప్రోత్సహించాలని కోరుకుంటున్నాను.శ్రీనివాస్ వడ్లమాణి మాట్లాడుతూ.. ఇందులో చాలా మంచి క్యారెక్టర్ ఇచ్చారు. దానికి బెస్ట్ కాంప్లిమెంట్స్ నాకు అనిల్ రావిపూడి టీమ్ నుంచే వచ్చాయి. . సాయి, అనిల్ ఇద్దరూ ఒకటే. వాళ్లని చూసినప్పుడు కృతజ్ఞత, ప్రేమ కలుగుతాయి. సాయిని దర్శకుడిగా నటుడిగా చూడడం చాలా హాయిగా ఉంది."సాయి కృష్ణ మాట్లాడుతూ.. "నా క్యారెక్టర్‌కి బెట్టింగ్ అంటే హై. మాకు ఇంత మంచి క్యారెక్టర్ ఇచ్చిన ఎస్ కృష్ణ గారికి థాంక్యూ. కచ్చితంగా ఈ సినిమా మీ అందరికీ చాలా కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది."

అదిరే అభి మాట్లాడుతూ.. "సాయి గారు, నేను 20 ఏళ్లుగా ఫ్రెండ్స్. ఈ సినిమా మొదటి జర్నీ నుంచి నేను ఉన్నాను. సాయి గారు చాలా మంచి డైరెక్టర్. ఇలాంటి బడ్జెట్‌లో ఇంత పెద్ద సినిమా చేయడం అసాధ్యం. కానీ డైరెక్టర్ గారు దాన్ని సాధ్యం చేసి చూపించారు. ఈ సినిమా యూత్‌ను, ఫ్యామిలీస్‌ను కచ్చితంగా అలరిస్తుంది. 27న కచ్చితంగా చాలా పెద్ద హై క్రియేట్ చేస్తుంది."

అనన్య శర్మ మాట్లాడుతూ.. "ఈ సినిమాలో లిప్‌స్టిక్ లావణ్య క్యారెక్టర్ ప్లే చేశాను. ఇది నాకు చాలా గుర్తుండిపోయే క్యారెక్టర్. అందరూ రిలేట్ చేసుకునే క్యారెక్టర్. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ చాలా మంచి ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. ఈ వేడుకలో సినిమా యూనిట్ అందరూ పాల్గొన్నారు.రేవంత్ మాట్లాడుతూ.. "అనిల్ గారు నాకు లైఫ్ ఇవ్వడం వల్లే ఈరోజు నేను ఈ స్థాయిలో ఉన్నాను. ఆయనకు ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటాను. 'హై' సినిమాలో చాలా మంచి క్యారెక్టర్ చేశాను. సాయి గారు నాకు చాలా మంచి క్యారెక్టర్ ఇచ్చారు. ఈ క్రెడిట్ అంతా ఆయనే. ఈ సినిమా 27వ తేదీన థియేటర్లలో రిలీజ్ అవుతుంది. అందరూ ఈ సినిమాను చూడాలని కోరుకుంటున్నాను."నటీనటులు: అనన్య శర్మ, ఎస్ కృష్ణ, పల్లవి దొర, కృష్ణ కమల్, సాయి కృష్ణ, రేవంత్ (బుల్లిరాజు)

తెలుగు రాష్ట్రాలకు మూడు కొత్త రైల్వే లైన్లు

కర్నూలు, నవంబర్ 23, విజన్ ఆంధ్ర

రాష్ట్రంలో రైల్వే కనెక్టివిటీని మరింత విస్తరించేందుకు మూడు కొత్త రైల్వే మార్గాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. మార్కాపురం?శ్రీశైలం?సికింద్రాబాద్, రాజంపేట?నెల్లూరు, సామర్లకోట?చింతూరు మార్గాల్లో కొత్త లైన్లు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని దక్షిణ కోస్తా రైల్వేజోన్ అధికారులు రైల్వే బోర్డుకు తాజాగా ప్రతిపాదనలు పంపారు

. ఈ మూడు మార్గాల అవసరం, ప్రయాణికులకు కలిగే ప్రయోజనాలు, సరకు రవాణాకు ఉన్న అవకాశాలను వివరించారు. వీటికి ఆమోదం లభిస్తే ఫైనల్ లొకేషన్ సర్వే చేపట్టడంతోపాటు సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపొందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రైల్వే బోర్డుకు తెలియజేశారు.


రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టుల ఆవశ్యకతను వివరిస్తూ రైల్వేశాఖకు లేఖలు రాసింది.సామర్లకోట నుంచి జగ్గంపేట, రంపచోడవరం, మారేడుమిల్లి మీదుగా పోలవరం జిల్లా చింతూరు సమీపం వరకు సుమారు 150 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్ నిర్మించాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతంలోని అనేక మండలాలకు రైలు సదుపాయం అందుబాటులో లేదు. ఈ మార్గం నిర్మిస్తే సామర్లకోట, రాజమహేంద్రవరం వైపు నుంచి ఏజెన్సీ ప్రాంతానికి రైల్వే కనెక్టివిటీ ఏర్పడుతుంది. ఇప్పటికే ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని చింతూరు, కూనవరం, వరరామచంద్రపురం మీదుగా తెలంగాణలోని భద్రాచలం, పాండురంగాపురం వరకు 173 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్ మంజూరైంది. తాజాగా ప్రతిపాదించిన సామర్లకోట?చింతూరు మార్గం ఈ లైన్‌తో అనుసంధానమైతే మూడు రాష్ట్రాల మధ్య రైల్వే రవాణా మరింత విస్తరించనుంది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ప్రాంతాల నుంచి బొగ్గు, ఇనుప ఖనిజాన్ని కాకినాడ పోర్టుకు తరలించేందుకు కూడా ఈ మార్గం ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

రాజంపేట నుంచి నెల్లూరు వరకు 120 కిలోమీటర్ల మేర మరో కొత్త రైల్వే లైన్ నిర్మించాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం రాజంపేట పరిసర ప్రాంతాల నుంచి నెల్లూరుకు నేరుగా రైలు మార్గం లేకపోవడంతో రేణిగుంట మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. ఓబుళవారిపల్లె నుంచి కృష్ణపట్నం పోర్టుకు ఇప్పటికే రైల్వే లైన్ ఉన్నప్పటికీ అది కృష్ణపట్నం రైల్ కంపెనీ లిమిటెడ్ ఆధీనంలో ఉంది. ఈ మార్గంలో ప్రయాణికుల రైళ్లు నడపాలనే డిమాండ్ ఉన్నా.. మధ్యలో ఉన్న పొడవైన సొరంగం భద్రతాపరమైన సమస్యగా మారుతోంది.

ప్రమాదం సంభవిస్తే ప్రయాణికులను బయటకు తీసుకురావడం కష్టమనే ఆందోళనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాజంపేట నుంచి నెల్లూరుకు ప్రత్యేకంగా కొత్త లైన్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఇది అందుబాటులోకి వస్తే ప్రయాణికుల రాకపోకలతోపాటు కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులకు సరకు రవాణా కనెక్టివిటీ మెరుగుపడనుంది.మార్కాపురం నుంచి శ్రీశైలం మీదుగా సికింద్రాబాద్ వరకు సుమారు 290 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్ నిర్మించాలనేది మరో కీలక ప్రతిపాదన. ప్రస్తుతం శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయానికి నేరుగా రైల్వే సదుపాయం లేదు. ఈ మార్గం నిర్మిస్తే సికింద్రాబాద్ వైపు నుంచి తెలంగాణతోపాటు ఉత్తరాది రాష్ట్రాల భక్తులు, మార్కాపురం వైపు నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలు, దక్షిణాది రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు రైలులో శ్రీశైలం చేరుకునేందుకు వీలవుతుంది. యాత్రికుల రాకపోకలు పెరగడంతో స్థానిక పర్యాటక, వాణిజ్య రంగాలకు కూడా ప్రయోజనం కలగనుంది.

మరోవైపు దొనకొండ?ఒంగోలు మధ్య కొత్త రైల్వే లైన్‌కు సంబంధించి ఇప్పటికే సర్వే, డీపీఆర్ తయారీ ప్రక్రియ కొనసాగుతోంది. మార్కాపురం?శ్రీశైలం?సికింద్రాబాద్ మార్గం క

డిప్యూటీ మేయర్ గా స్వాతి ప్రమాణ స్వీకారం



అనంతపురం టౌన్, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర):

అనంతపురం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ గా టీడీపీ సీనియర్ యువ నాయకులు రమేశ్ రాయల్ సతీమణి స్వాతి సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రమేశ్ రాయల్ అభిమానులు పెద్ద ఎత్తున సంతోషం వ్యక్తం చేశారు. అభిమానులు మాట్లాడుతూ మంచి మనసున్న యువ నాయకుడు, నలుగురికి సాయం చేసే మంచి మనస్సు ఉన్న రమేశ్ రాయల్ కుటుంబానికి డిప్యూటీ మేయర్ పదవి వరించడం కష్టానికి ఫలితం అని అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అభిమానులు బాణాసంచా కాల్చి రమేశ్ రాయల్ దంపతులం సన్మానించారు.

సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం



అనంతపురం టౌన్, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర):

శ్రీ సత్యసాయి శతవర్ష జన్మోత్సవం సంగర్భంగా సత్యసాయి సేవాసమితి ట్రస్ట్ అరవిందనగర్ 3వ క్రాస్ వారి ఆధ్వర్యంలో నగరంలోని రుద్రంపేట,తపోవనం , ఓల్డ్ సిటీ తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున నాణ్యమైన భోజనాన్ని ప్రజలకు వంపిణీ మహా నారాయణసేవ కార్యక్రమం చేసినట్లు ట్రస్ట్ కన్వీనర్ నరసింహప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి 101 జన్మదినం సందర్భంగా అన్నదానకార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. తాము ట్రస్ట్ ఆధ్వర్యంలో పదుల సంవత్సరాలు నుంచి అన్నదాన కార్యక్రమం చేస్తున్నామని ఇక ముందు కూడా కొనసాగిస్తామని నరసింహప్ప స్పష్టం చేశారు.

ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి బాలాజీ



అనంతపురం రూరల్, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) :

పంచాయతీ ఎన్నికల ప్రచారంలో రుద్రంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి గుండ్లమడుగు బాలాజీ సోమవారం అభిమానులతో కలసి భారీఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పంచాయతీలోని ప్రతి ఇంటికి వెళ్లి కత్తెర గుర్తుకి ఓటు వేసి వేయించి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గుర్తుగా కత్తెరను అందజేశారు. తనను గెలిపిస్తే గ్రామ వంచాయతీనీ అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజలనుంచి బాలాజీకి మంచి స్పందన లభించింది తప్పకుండా సర్పంచిగా విజయం సాధిస్తామని బాలాజీ స్పష్టం చేశారు.

ఒక్కసారి అవకాశం కల్పించండి అంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్న వైసిపి సర్పంచ్ అభ్యర్థి శోభారాణి



బద్వేలు, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) బద్వేల్ మండలం తిరువెంగళపురం గ్రామపంచాయతీ వైసిపి పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాతూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు మాజీ డీలర్ బిజీ వేముల సుబ్బారెడ్డి కోడలు అయిన బిజి వేముల శోభారాణి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా సోమవారం ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి రాఘవ రెడ్డి పేట, ఎత్తి రాజు పల్లె, హరిజనవాడ, గాండ్ల తిమ్మాయ పల్లె, శ్రీరామ్మగర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు అనంతరం సర్పంచ్ అభ్యర్థి శోభారాణి మాట్లాడుతూ ఒకసారి తిరువెంగళపురం సర్పంచ్ గా నాకు అవకాశం కల్పించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పంచాయతీ అభివృద్ధికి తోడ్పడుతానని గ్రామాలలో మౌలిక సదుపాయాలు అయిన మంచినీటి సౌకర్యం, వీధి రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ మొదలగు ఏర్పాటు చేస్తానని యువకులమైన విద్యావంతురాలైన నాకు అవకాశం కల్పించాలని ఆమె ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు బిజీవేముల సుబ్బారెడ్డి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

ఉంగరం గుర్తుపై ఓట్లు వేసి నన్ను గెలిపించండి సర్పంచ్ అభ్యర్థి మనికల హరిత విజ్ఞప్తి



బద్వేలు, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) బద్వేలు మండలం తిప్పనపల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మణికల హరిత సోమవారం సాయంత్రం తన అనుచరులు వేణుగోపాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, ఓబుల్ రెడ్డి, తిరుమలరెడ్డి మద్దతుదారులతో వెంకటశెట్టి పల్లె, తిప్పనపల్లె గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా మణికల హరిత పోటీ చేస్తున్నదని కావున పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు తప్పకుండా ఈమెకు కేటాయించిన ఉంగరం గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు అదేవిధంగా పంచాయతీ పరిధిలో అనేక మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని పంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతామన్నారు ఒక్కసారి అవకాశం కల్పించి హరితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, దొంతి రెడ్డి ఈశ్వర్ రెడ్డి, రవీంద్రారెడ్డి, ధర్మయ్య, దయాకర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, కృష్ణారెడ్డి, గ్రామ ప్రజలు మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ప్రత్యర్థుల ఎత్తుగడలు ఫలించలేదు హైకోర్టులోను న్యాయమే గెలిచింది

వైసిపి నేత పోకల మల్లికార్జున రెడ్డి

కలసపాడు, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర)
కలసపాడు మండలం రాజుపాలెం గ్రామ పంచాయతీ వైసిపి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రముఖ కాంట్రాక్టర్ పోకల మల్లికార్జున్ రెడ్డి సతీమణి వాణి పోటీ చేస్తున్న సందర్భంగా ఆమె పట్ల పంచాయతీ పరిధిలోని ప్రజలు చూపిస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక, ప్రజల మద్దతు పొందలేక ప్రత్యర్థులు హైకోర్టును ఆశ్రయించినప్పటికీ న్యాయమే గెలిచిందని ఆయన అన్నారు పంచాయతీలో ఎవరు ఎన్ని కుట్రపన్ని పన్నిన, అడ్డంకులు సృష్టించిన ప్రజలు మా వైపే ఉన్నారని ఆయన దిమా వ్యక్తం చేశారు ఈనెల 26న జరిగే పంచాయితీ ఎన్నికలలో మంచం గుర్తుపై ఓట్లు వేసి వేయించి నా సతీమణి వాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు



అనారోగ్యంతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న

సర్పంచ్ అభ్యర్థి కార్తికేయ

గోపవరం, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) గోపవరం మండలం బ్రాహ్మణ పల్లె పంచాయతీ టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాళ్లూరి కార్తికేయ గత రెండు రోజులుగా అనారోగ్యంతో ఉన్నప్పటికీ సోమవారం సాయంత్రం తన అనుచరులు మద్దతు దారులతో కలిసి బ్రాహ్మణ పల్లె గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ తనకు కేటాయించిన ఉంగరం గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు ఈ సందర్భంగా కార్తికేయ మాట్లాడుతూ పంచాయతీలో తిష్ట



వేసిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అదేవిధంగా పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. కూటమి అభ్యర్థిగా ఉన్న నాకు ప్రతి ఒక్కరూ సహకరించి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తారని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, లగ్గా రమణయ్య, గోగుల సుధాకర్, వేముల రమణయ్య, కొండ శ్రీనివాస్ రెడ్డి, దుగ్గిరెడ్డి శంకర్ రెడ్డి, మరియు టిడిపి పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

13 వ డివిజన్ కార్పొరేటర్ గా ప్రమాణస్వీకారం చేసిన కొట్టే రుక్మిణమ్మ



తిరుపతి, విజన్ ఆంధ్ర

తిరుపతి కార్పొరేషన్ 13 డివిజన్ కార్పొరేటర్ గా కొట్టే రుక్మిణమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఎస్వీ యూనివర్సిటీలోని ఆడిటోరియంలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆమె ప్రమాణ స్వీకారం చేసి మీడియాతో మాట్లాడారు. తనను కార్పొరేటర్ గా గెలిపించిన



13 డివిజన్ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటామని చెప్పారు. డివిజన్లోని ప్రజలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా ఏ ఆపద వచ్చినా సాయం చేయడంలో ముందు ఉంటానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత క్రమంలో దృష్టి సారిస్తానని చెప్పారు. డివిజన్లోని సమస్యలన్నిటిని పరిష్కరించి ఆదర్శ డివిజన్ గా చేసేందుకు అధికారులు ప్రజల భాగస్వామ్యంతో కృషి చేస్తానని రుక్మిణమ్మ తెలిపారు. కార్పొరేటర్ రుక్మిణమ్మ తన కుమారుడు టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా టౌన్ క్లబ్ సర్కిల్లోని ఎన్టీఆర్ విగ్రహానికి గజ పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి ర్యాలీగా ప్రమాణస్వీకారంతో కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు రుక్మిణమ్మను శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

58వ డివిజన్ కార్పొరేటర్ గా ప్రమాణ స్వీకారం చేసిన రాజారెడ్డి



తిరుపతి,విజన్ ఆంధ్ర

తిరుపతి కార్పొరేషన్ పరిధిలోని 58వ డివిజన్ పార్టీ కార్పొరేటర్ గా జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఎస్ వి యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రమాణం చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. 58 వ డివిజన్ కార్పొరేటర్ గా గెలిపించిన డివిజన్ ప్రజలందరికీ జీవితాంతం రుణపడి ఉంటానని, ఏ ఒక్కరికి ఏ ఆపద వచ్చినా ఏ అవసరం వచ్చినా తాను ముందుండి తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. డివిజన్ పరిధిలో ప్రధానంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. డివిజన్ ను సమస్యల రహిత ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రాజారెడ్డి చెప్పారు. అనంతరం పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు, స్నేహితులు ఆయనను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

48 వ డివిజన్ కార్పొరేటర్ గా ఆర్. పీ శ్రీనివాసులు ప్రమాణ స్వీకారం



తిరుపతి, విజన్ ఆంధ్ర

తిరుపతి నగరపాలక సంస్థ 48వ డివిజన్ కార్పొరేటర్ గా తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఎస్వీయూ యూనివర్సిటీలోని శ్రీనివాస ఆడిటోరియంలో జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. అనంతరం పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు స్నేహితులు సన్నిహితులు ఆర్ పీ శ్రీనివాసులను కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా.. 48వ డివిజన్ అభివృద్ధికి అంకిత మోతానని చెప్పారు. తనపై విశ్వాసంతో ఓటు వేసి కార్పొరేటర్ గా గెలిపించిన డివిజన్ ప్రజలందరికీ జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. డివిజన్ ను సమస్యల రహిత ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే కార్పొరేటర్ గా ప్రతి కుటుంబానికి అండగా నిలిచే ప్రజాప్రతినిధిగా ఆదర్శవంతంగా పనిచేస్తానని ఆర్పి శ్రీనివాసులు తెలిపారు.

కార్పొరేటర్ గా ప్రమాణ స్వీకారం చేసిన మన్నూరు అమృతలక్ష్మి



తిరుపతి, నవంబర్ 23 :విజన్ ఆంధ్ర

తిరుపతి కార్పొరేషన్ 23 వ డివిజన్ కార్పొరేటర్ గా మన్నూరు అమృత లక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. ఎస్ వి యూనివర్సిటీ లోని శ్రీనివాస ఆడిటోరియంలో సోమవారం జరిగిన ప్రమాణస్వీకారంలో ఆమె ప్రమాణం చేశారు. అంతకు మునుపు కార్పొరేటర్ అమృతలక్ష్మి తన తండ్రి తిరుపతి కోపరేటివ్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ మన్నూరు జయకుమార్ తో కలిసి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తమ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు అనుచరులతో ర్యాలీగా శ్రీనివాస ఆడిటోరియం కు చేరుకున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆమెను పలువురు కలసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అమృతలక్ష్మి మాట్లాడుతూ తనను కార్పొరేటర్ గా గెలిపించిన 23వ డివిజన్ ప్రజలందరికీ జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పారు. డివిజన్ లోని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తన తండ్రి మన్నూరు జయకుమార్ తో కలిసి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చొరవ చూపుతామన్నారు. డివిజన్లోని ప్రజలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా, ఆపద వచ్చిన సాయం కావాలన్నా తన కు తెలియజేస్తే తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటానని అమృత లక్ష్మి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆశీస్సులను తీసుకున్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన కార్పొరేటర్ బట్టే వెంకట కీర్తి



తిరుపతి, విజన్ ఆంధ్ర

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి 32 వ డివిజన్ కార్పొరేటర్ బట్టే వెంకట కీర్తి, ఆమె భర్త కిరణ్ కుమార్ లు గజ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సోమవారం ఎస్వీ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో బట్టే వెంకట కీర్తి 32వ డివిజన్ కార్పొరేటర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బట్టే వెంకట కీర్తి మాట్లాడుతూ 32వ డివిజన్ పరిధిలో సమస్యల రహిత ఆదర్శవంతమైన డివిజన్ గా చేయడమే తన లక్ష్యమని చెప్పారు. తనపై విశ్వాసంతో తనకు ఓట్లేసి గెలిపించిన 32వ డివిజన్ ప్రజలను జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని డివిజన్ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా దృష్టి సారిస్తానని వెంకట కీర్తి తెలిపారు.

చిత్తూరు నగరపాలక సంస్థ నూతన మేయర్‌గా

కఠారి హేమలత ప్రమాణ స్వీకారం



– డిప్యూటీ మేయర్‌గా 24వ వార్డు సభ్యుడు ఏ. గోపీనాథ్ ఎన్నిక

– మేయర్‌తో పాటు నూతన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం

– ప్రతి వార్డును స్మార్ట్ వార్డుగా తీర్చిదిద్ది, చిత్తూరు నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం: మేయర్ కఠారి హేమలత

చిత్తూరు, నవంబర్ 23:

చిత్తూరు నగరపాలక సంస్థ నూతన మేయర్‌గా ఎన్నికైన కఠారి హేమలత సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు.

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎం ఎల్ ఏ కె.మురళి మోహన్ లు హాజరవ్వగా జిల్లా కలెక్టర్ నూతన మేయర్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు.

అనంతరం నగరపాలక సంస్థకు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు కూడా ప్రమాణ స్వీకారం చేయడంతో నగరపాలక సంస్థలో నూతన పాలకవర్గం కొలువుదీరింది.

అనంతరం నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులందరూ కలిసి 24వ వార్డు కార్పొరేటర్ ఏ. గోపీనాథ్‌ను డిప్యూటీ మేయర్‌గా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన వార్డు సభ్యులను సన్మానించారు.

ఈ సందర్భంగా మేయర్ కఠారి హేమలత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులతో రెండోసారి మేయర్‌గా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన అత్తమామలు కఠారి అనురాధ, మోహన్, భర్త ప్రవీణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ చిత్తూరు నగర అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన చిత్తూరు నగర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

మేయర్ పదవిని కేవలం అధికారంగా కాకుండా నగర అభివృద్ధికి బాధ్యతగా భావించి పనిచేస్తానని, నగరంలోని ప్రతి వార్డును స్మార్ట్ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు విద్య, వైద్య సేవల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడటంతో పాటు రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని చెప్పారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కార్పొరేటర్లందరితో సమన్వయంతో పనిచేస్తామని, చిత్తూరు నగరపాలక సంస్థకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సహకారంతో చిత్తూరు నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కఠారి కుటుంబం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు.

డిప్యూటీ మేయర్ ఏ. గోపీనాథ్ మాట్లాడుతూ చిత్తూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మేయర్‌గా ఎన్నికైన కఠారి హేమలతతో పాటు నూతన కార్పొరేటర్లకు అభినందనలు తెలియజేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, ఎన్నికల ఇన్‌ఛార్జ్ పెంచల శ్రీకాంత్, రీజినల్ కోఆర్డినేటర్ దామర్చెల్ల సత్య, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, మాజీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్లు, సీనియర్ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నగరపాలక సంస్థ ఎన్నికలను సజావుగా నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అదనపు ఎన్నికల అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్, ఇతర ఎన్నికల అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

తనపై నమ్మకం ఉంచి డిప్యూటీ మేయర్‌గా ఎన్నుకున్న కార్పొరేటర్లందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ, చిత్తూరు నగర అభివృద్ధి కోసం అందరితో సమన్వయంతో పనిచేస్తానని పేర్కొన్నారు. తన రాజకీయ ప్రస్థానానికి తోడ్పడిన తన వార్డు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రమాణ స్వీకారం చేసిన కార్పొరేటర్లు:

2వ వార్డు డి. ఉదయ్ కుమార్, 3వ వార్డు జె.సి. లితీష్ కుమార్, 4వ వార్డు వి.ఎస్. నళిని, 5వ వార్డు కె. లలిత, 6వ వార్డు టి. నాగలక్ష్మి, 8వ వార్డు బి. శంకర్, 9వ వార్డు ఎన్. రాజేష్ కుమార్ రెడ్డి, 10వ వార్డు ఎం. వసంత, 11వ వార్డు ఆర్. రాజశేఖర్, 12వ వార్డు ఎస్. షాహిదా, 13వ వార్డు బి. జగన్, 14వ వార్డు కె. లక్ష్మి, 15వ వార్డు ఎస్. జయలక్ష్మి, 16వ వార్డు ఆర్. గోవిందన్, 17వ వార్డు కె. ఉమ, 18వ వార్డు ఆర్. సుజాత, 19వ వార్డు ఎన్. భార్గవి, 20వ వార్డు జె. దీప్తి, 21వ వార్డు సి. నందిని, 22వ వార్డు ఆర్. దివ్య, 23వ వార్డు సి. అశోక్ కుమార్, 24వ వార్డు ఏ. గోపీనాథ్, 25వ వార్డు కె. వరుణ్ కుమార్, 26వ వార్డు కె. అశోక్, 27వ వార్డు జె. లక్ష్మీపతి నాయుడు, 28వ వార్డు టి. తేజశ్రీ, 29వ వార్డు కె. హేమలత, 30వ వార్డు కె. కాంచన, 31వ వార్డు ఎ. తమిళరసి, 32వ వార్డు డి. స్వరూప రాణి, 33వ వార్డు కె. శివకుమార్, 34వ వార్డు ఎం. ఆనంద్ బాబు, 35వ వార్డు వి. రమణి, 36వ వార్డు ఇ. ఇందు, 37వ వార్డు డి. అనసూయ, 38వ వార్డు ఎ. కల్పన, 39వ వార్డు సి. హేమవతి, 40వ వార్డు ఎ. గుణశేఖర్, 41వ వార్డు ఎ. ఉమామహేశ్వరి, 42వ వార్డు బి. పూర్ణచంద్రరావు, 43వ వార్డు జి. విజయలక్ష్మి, 44వ వార్డు కోలా మాధవి, 45వ వార్డు సి. వీణ రాణి, 46వ వార్డు ఎస్.కె. పుష్పలత, 47వ వార్డు ఎ.ఆర్. గోపి, 48వ వార్డు అల్లు దుర్గాప్రసాద్, 49వ వార్డు యు. హేమావతి, 50వ వార్డు సి. భువనేశ్వరి, 51వ వార్డు జి. పూంగవనం, 52వ వార్డు పి.ఎస్. చంద్రశేఖర్, 53వ వార్డు ఎస్. షమా, 54వ వార్డు ఇ. రథి దేవి, 55వ వార్డు సి.ఎం. విజయ, 56వ వార్డు పి. మోహన్, 57వ వార్డు ఎస్. రెడ్డప్ప, 58వ వార్డు యు. పుష్ప, 59వ వార్డు ఎస్. భాను, 60వ వార్డు పి. డిల్లి బాబు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శైలజ, నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

చిత్తూరు మేయర్ గా
కటూరి హేమలత ప్రమాణ స్వీకారం



చిత్తూరు నవంబర్ 23 విజన్ ఆంధ్ర ప్రతినిధి

చిత్తూరు,తేది: 23.11.2026

చిత్తూరు నగర నూతన మేయర్‌గా కఠారి హేమలత ప్రమాణ స్వీకారం

చిత్తూరు, నవంబర్ 23: చిత్తూరు నగరపాలక సంస్థ నూతన మేయర్‌గా ఎన్నికైన కఠారి హేమలత సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం కూడా అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్ కఠారి హేమలత తో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్,పూతలపట్టు ఎం.ఎల్ ఏ మురళీమోహన్, జెడ్పీ చైర్‌పర్సన్ శైలజ, నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న
సర్పంచ్ అభ్యర్థి బిజివేముల జయమ్మ



బద్వేలు, నవంబర్ 22 (విజన్ ఆంధ్ర) బద్వేల్ మండలం తిరువెంగళపురం గ్రామపంచాయతీ టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా తిరువెంగళపురం గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి సతీమణి బిజి వేముల జయమ్మ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా ఆదివారం సాయంత్రం తిరువెంగళపురం గ్రామంలో తన మద్దతుదారులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ సూర్యనారాయణ రెడ్డి ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నామని పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలో మౌలిక వసతులు, విద్యుత్, మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ, సిసి రోడ్లు ఏర్పాటు చేసి పంచాయతీని అభివృద్ధి పథం వైపు పయనించేందుకు కృషి చేస్తామని కావున మాకు కేటాయించిన మంచం గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు, ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు--

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అభ్యర్థి బిజివేముల జయమ్మ

బద్వేలు,

నవంబర్ 23 (విజన్ ఆంధ్ర)

బద్వేల్ మండలం తిరువెంగళపురం గ్రామపంచాయతీ టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా తిరువెంగళపురం గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి సతీమణి బిజి వేముల జయమ్మ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా సోమవారం సాయంత్రం పోలు గారి పల్లె తిరువెంగళపురం, మరియు హరిజనవాడ గ్రామలలో తన మద్దతుదారులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ సూర్యనారాయణ రెడ్డి ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నామని పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలో మౌలిక వసతులు, విద్యుత్, మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ, సిసి రోడ్లు ఏర్పాటు చేసి పంచాయతీని అభివృద్ధి పథం వైపు పయనించేందుకు కృషి చేస్తామని కావున మాకు కేటాయించిన మంచం గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు, ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



యూనివర్సల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స్ భాగస్వామ్యంతో అమరావతిలో
ఫిర్యాదుల పరిష్కార శిబిరాన్ని ముగించిన ఐఆర్‌డీఏఐ, జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్

– శిబిరంలో పాల్గొన్న 39 బీమా కంపెనీలు, 227 ఫిర్యాదులు ద్వారా రూ. 11.1 కోట్లకు పైగా క్లెయిమ్‌ల పరిష్కారం

అమరావతి, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర): జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తరపున ఐఆర్‌డీఏఐ మార్గదర్శకత్వంలో, యూనివర్సల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ అమరావతిలో నిర్వహించిన ఫిర్యాదుల పరిష్కార శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించింది.

ఇది భారత బీమా నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థ
(ఐఆర్‌డీఏఐ)
చేపట్టిన 'ఫిర్యాదుల పరిష్కార మాసం నవంబర్ 2026' కార్యక్రమంలో భాగంగా జరిగింది.

ఈ శిబిరంలో జనరల్ ఇన్సూరెన్స్, జీవిత బీమా మరియు ఆరోగ్య బీమా రంగాలకు చెందిన మొత్తం 39 బీమా సంస్థలు పాల్గొన్నాయి.

ఈ సందర్భంగా ఐఆర్‌డీఏఐ పిపిజిఆర్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్ ఎ.వి. రావు మాట్లాడుతూ

పెండింగ్‌లో ఉన్న పాలసీదారుల ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయడంతో పాటు, బీమా రంగంపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించామన్నారు.

"ఫిర్యాదులను పరిష్కరించండి. విశ్వాసాన్ని పునరుద్ధరించండి. నమ్మకాన్ని బలోపేతం చేయండి."ఈ కార్యక్రమం యొక్క ప్రధాన సందేశం గా చెప్పారు. ఈ శిబిరంలో పాలసీదారుల నుంచి అందిన 227 ఫిర్యాదులను అక్కడికక్కడే విజయవంతంగా పరిష్కరించామని చెప్పారు. ఈ శిబిరం ద్వారా రూ. 11.1 కోట్లకు పైగా విలువైన క్లెయిమ్‌లను పరిష్కరించడం జరిగిందన్నారు. కంపెనీ గ్రీవెన్స్ రిడ్రెసల్ ఆఫీసర్, ఐఆర్‌డీఏఐకి చెందిన బీమా భరోసా పోర్టల్, స్థానిక అంబుడ్స్‌మన్ కార్యాలయంతో కూడిన మూడు అంచెల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ గురించి వివరించారు. బీమా సంస్థలు ఇటువంటి కార్యక్రమాలను ఏడాది పొడవునా కొనసాగించాలని, ఫిర్యాదులను మానవీయ దృక్పథంతో వేగంగా పరిష్కరించాలని కోరారు. తద్వారా బీమా రంగంపై ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేయడంతో పాటు, బీమా స్వీకరణను మరింత ప్రోత్సహించవచ్చని ఆయన సూచించారు.

హైదరాబాద్ ఇన్సూరెన్స్ అంబుడ్స్‌మన్ జి. శోభారెడ్డి మాట్లాడుతూ

బీమా అనేది నమ్మకంపై ఆధారపడిన ఒక వాగ్దానం. అయితే, క్లెయిమ్ అనేది పాలసీదారులకు అత్యంత కీలకమైన సందర్భం. అలాంటి సమయంలో ప్రతి పాలసీదారుడి పట్ల సానుభూతితో, బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో ముఖ్యం. వినియోగదారులు తమ బీమా కవరేజ్ మరియు హక్కుల గురించి పూర్తిగా అవగాహన కలిగి ఉండేలా, పాలసీ కొనుగోలు సమయంలో స్పష్టమైన, అర్థవంతమైన మరియు పారదర్శకమైన సమాచారాన్ని అందించాలి. బీమా సంస్థలు, పాలసీదారుల మధ్య సమాచార అంతరాన్ని తగ్గించి, బీమా వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడానికి అన్ని భాగస్వాములు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు.

యూనివర్సల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ కస్టమర్ ఆఫీసర్ వర్ష గుజరాతీ మాట్లాడుతూ

"యూనివర్సల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స్‌లో, టాము చేపట్టే ప్రతి కార్యక్రమానికి వినియోగదారులే కేంద్రబిందువు. వారి నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, సమస్యలకు సకాలంలో పరిష్కారం అందించేందుకు ఐఆర్‌డీఏఐ నిర్వహిస్తున్న 'ఫిర్యాదుల పరిష్కార మాసం' ఒక అర్థవంతమైన కార్యక్రమం అని చెప్పారు. అమరావతిలో ఈ ఫిర్యాదుల పరిష్కార శిబిరాన్ని నిర్వహించే అవకాశం లభించడం పై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలోజనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్‌కు ఐఆర్‌డిఏఐ నామినేటెడ్ ఈసీ సభ్యుడుప్రొఫెసర్ బెజోన్ కుమార్ మిశ్రా, ఎ. ఉమా దేవి, మేనేజర్, ఎల్ఐసి ఆఫ్ ఇండియా సిఆర్ఎం, హరిశంకర్ మేనన్, కన్సల్టెంట్ & ఈఏ, జిఐ కౌన్సిల్ సెక్రటరీ జనరల్, మరియు ఐఆర్‌డిఏఐ, యూనివర్సల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స్ నుండి ఇతర సీనియర్ ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలను మరింత బలోపేతం చేయడంతో పాటు, పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు బీమా భరోసా పోర్టల్, ఇన్సూరెన్స్ అంబుడ్స్‌మన్ వ్యవస్థ వంటి వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవడంపై దృష్టి సారించింది. వినియోగదారుల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడంలో, అలాగే '2047 నాటికి అందరికీ బీమా' అనే జాతీయ లక్ష్యాన్ని సాధించడంలో బీమా పరిశ్రమలోని భాగస్వాములందరికీ ఉన్న ఉమ్మడి బాధ్యత పైచర్చ కార్యక్రమాలు జరిగాయి.

డా. ఎన్. బాలసుబ్రహ్మణ్యంకు
ఏపీఏఎస్ యువ శాస్త్రవేత్త పురస్కారం



తిరుపతి, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) :

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అధ్యాపకులు డా. ఎన్. బాలసుబ్రహ్మణ్యం ప్రతిష్ఠాత్మకమైన ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (ఏపీఏఎస్), అమరావతి ప్రకటించిన సాంకేతిక మరియు ఇంజినీరింగ్ శాస్త్రాల విభాగంలో యువ శాస్త్రవేత్త గుర్తింపునకు ఎంపికయ్యారు.ఇంజినీరింగ్ శాస్త్ర రంగంలో ఆయన అందిస్తున్న విద్యా, పరిశోధనా సేవలు మరియు భవిష్యత్తులో పరిశోధనల ద్వారా మరిన్ని విజయాలు సాధించే సామర్థ్యానికి ఈ గుర్తింపు లభించింది. 1963లో స్థాపించబడిన ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ రాష్ట్రంలో శాస్త్రీయ పరిశోధనలను, విద్యా ప్రమాణాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తోంది.ఈ సందర్భంగా 2027లో నిర్వహించనున్న ఏపీఏఎస్-2027 కార్యక్రమంలో డా. బాలసుబ్రహ్మణ్యంకు యువ శాస్త్రవేత్త సర్టిఫికెట్‌తో పాటు ప్రశంసాపత్రం అందజేయనున్నారు. అంతేకాకుండా యువ శాస్త్రవేత్తలకు, యంగ్ రీసెర్చర్స్ ఫోరమ్ సభ్యులకు కల్పించే ప్రత్యేక సదుపాయాలు, గౌరవాలు ఆయనకు లభించనున్నాయి.డా. బాలసుబ్రహ్మణ్యం ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపునకు ఎంపిక కావడం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి గర్వకారణమని, విశ్వవిద్యాలయ పరిశోధనా మరియు విద్యా రంగ ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న తిరువెంగళపురం
టిడిపి సర్పంచ్ అభ్యర్థి భూమి రెడ్డి భారతమ్మ



బద్వేలు, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) బద్వేలు మండలం తిరువెంగళపురం గ్రామపంచాయతీ టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా పాపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు భూమిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి సతీమణి, భారతమ్మ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా సోమవారం తన అనుచరులు మద్దతు దారులతో పంచాయతీలోని శ్రీరామ్ నగర్, గాండ్ల తిమ్మాయ పల్లె, ఎత్తి రాజు పల్లె గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా భూమి రెడ్డి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ మాకు కేటాయించిన వంకాయ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తూ ప్రజలను కోరుతున్నా అన్నారు అదేవిధంగా పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలో మౌలిక వసతులు అయిన డ్రైనేజీ, విద్యుత్, సిసి రోడ్లు, మంచినీటి సౌకర్యం కల్పిస్తామని అదేవిధంగా పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పోలుచర్ల వెంకటసుబ్బయ్య,నాగేండ్ల. వెంకట సుబ్బారెడ్డి, బిజి వేముల లక్ష్మిరెడ్డి, ఎల్లారెడ్డి, ఎంపీటీసీ రాజకుమార్, మాజీ ఎంపీటీసీ బాలయ్య, భాస్కర్ రెడ్డి, ఎర్రగోళ్ల జయరామయ్య, మజారి సుబ్బయ్య, గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

పంచాయతీ ఎన్నికల పోలింగ్ రోజున ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు సెలవు
జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి డా.శ్రీధర్ చెరుకూరి

కడప,నవంబర్ 23(విజన్ ఆంధ్ర)



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ జరిగే రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు మూడు విడతల్లో నవంబర్ 26, నవంబర్ 29, డిసెంబర్ 2 తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు ఆయా పోలింగ్ తేదీల్లో స్థానిక సెలవు ప్రకటించేలా జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం అధికారాలు కల్పించిందని తెలిపారు.అదేవిధంగా ఓటు హక్కు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా సాధారణ విధి నిబంధనలకు అను గుణంగా ఆలస్యంగా విధులకు హాజరయ్యేందుకు లేదా ముందుగా విధుల నుంచి వెళ్లేందుకు, కొంత సమయం సెలవు పొందేందుకు అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.

ఘనంగా 39 వ వార్డు టిడిపి కౌన్సిలర్
తుడిమెళ్ళ విజయమ్మ ప్రమాణ స్వీకారం



బద్వేలు, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) బద్వేలు మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అభ్యర్థిపై టిడిపి కౌన్సిలర్ అభ్యర్థి తుడిమెళ్ళ విజయమ్మ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం బద్వేలు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ చైర్మన్, మరియు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ కృష్ణ, స్పెషల్ ఆఫీసర్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార మహోత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమానికి బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు 39 వ వార్డు టిడిపి కౌన్సిలర్ తుడిమెల్ల విజయమ్మ తన కుటుంబ సభ్యులు, మరియు బంధువులు శ్రేయోభిలాషుల మధ్య అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది గత 16 సంవత్సరాల నుండి వేచి ఉన్న ఫలితం నేడు ఫలించడంతో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయింది దీంతో కౌన్సిలర్ విజయమ్మను బంధువులు, వార్డు ప్రజలు శ్రేయోభిలాషులు అభినందిస్తూ పూలమాలలతో ముంచత్తారు,వారి యొక్క సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా విజయమ్మ బంధువులకు, వార్డు ప్రజలకు, శ్రేయోభిలాషులకు అందరికీ ఆమె తమ కృతజ్ఞతలు తెలియజేశారు

కందుకూరుపల్లి సమీపంలో పులి సంచారం.. భయాందోళనలో గ్రామస్తులు



అమడగూరు, నవంబర్ 23(విజన్ ఆంధ్ర విలేకరి)

శ్రీ సత్యసాయి జిల్లా అమడగూరు మండల పరిధిలోని కందుకూరుపల్లి గ్రామ సమీపంలో పులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మహ్మదాబాద్ నుంచి కందుకూరుపల్లి గ్రామానికి బొలెరో వాహనంలో వెళ్తున్న సమయంలో రోడ్డుపై పులి అడ్డంగా నిలబడినట్లు ప్రత్యక్షంగా చూసిన గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు.

అనుకోకుండా రోడ్డుపై పులి కనిపించడంతో వాహనంలో ప్రయాణిస్తున్న వారు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన ఫొటోలను తీసి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో గ్రామస్థుల వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసినట్లు తెలిపారు. పులి సంచరిస్తున్నట్లు సమాచారం వెలువడటంతో కందుకూరుపల్లి, పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులు సూచిస్తున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి పులి సంచారంపై పరిశీలన చేపట్టి, ప్రజలకు తగిన సూచనలు జారీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

బాపట్ల మున్సిపాలిటీ లో ఎన్నికల ప్రచారం



బాపట్ల, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)

బాపట్ల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 1,2,3వ వార్డులలో కూటమి అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు , కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఇస్కా సునీల్ కుమార్ , బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ స్థానిక వార్డులలో పర్యటించారు. వార్డు కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఇంటింటికీ వెళ్తూ కూటమి మేనిఫెస్టోను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తాతా జయ ప్రకాష్ నారాయణ,వార్డుల కౌన్సిలర్ అభ్యర్థి ,కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కీచక వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యపై చర్యలు తీసుకోవాలి

:ఆమరణ నిరాహార దీక్షకు దిగిన బాధిత మహిళా ప్రొఫెసర్ తేజశ్రీ



హైదరాబాద్, నవంబర్ 23(విజన్ ఆంధ్ర ప్రతినిధి)

లైంగిక వేధింపులకు పాల్పడ్డ కీచక వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యపై చర్యలు తీసుకోకుండా ఇంకా పదవిలో కొనసాగిస్తూ తనకు అన్యాయం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి తనకు న్యాయం చేయాలని, అదేవిధంగా యూనివర్సిటీలో మహిళల భద్రతకు చర్యలు తీసుకోవాలని, తనకు మద్దతుగా నిలిచిన వారిపై అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన బాధిత మహిళా ప్రొఫెసర్ తేజశ్రీ.

కుమ్మరవాండ్లపల్లి పంచాయతీలో విస్తృతంగా సర్పంచ్ ఎన్నికల ప్రచారం.

నిర్వహించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కదిరి, నవంబర్ 23(విజన్ ఆంధ్ర ప్రతినిధి)

కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లి మేజర్ పంచాయతీలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ , మాజీ ఎమ్మెల్యే ఎం.ఎస్. పార్థసారథి విస్తృతంగా పాల్గొన్నారు. ప్రతి ఇంటి తలుపు తడుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను తెలుసుకుంటూ కూటమి సర్పంచ్ అభ్యర్థి భార్గవ్ కు వార్డు సభ్యుల అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ, గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థి భార్గవ్ ను మరియు వార్డు సభ్యుల అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కదిరి మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక



















కదిరి,నవంబర్ 23(విజన్ ఆంధ్ర ప్రతినిధి)

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీ చైర్పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక సోమవారం జరిగింది. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, కదిరి ఆర్డీవో ఎ. కళావతి ఎన్నిక అయ్యిన కౌన్సిలర్ల ద్వారా ప్రమాణ స్వీకారం చేశారు.

మున్సిపల్ చైర్పర్సన్ గా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి షేక్ ఆర్షియా బాను, వైస్ చైర్మన్ గా . విజయ్ కుమార్ టీడీపీ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్. బీజేపీ మాజీ ఎమ్మెల్యే పార్థసారథి. జనసేన ఇన్చార్జ్ భైరవ ప్రసాద్ పాల్గొన్నారు..కదిరి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది 25వ వార్డులో రూ.1.47 కోట్ల అభివృద్ధి పనులకు చైర్పర్సన్ తొలి సంతకం చేసారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు.

కదిరి మున్సిపాలిటీ చైర్పర్సన్గా, వైస్ చైర్పర్సన్గా, 27 మంది కౌన్సిలర్లుగా ఎన్నికైన కూటమి ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా కదిరి నియోజకవర్గ ప్రజలందరి తరపున ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం తమ బాధ్యత అని, ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి అభ్యర్థులను గెలిపించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి ప్రజాప్రతినిధులందరూ జవాబుదారీతనంతో పనిచేయాలని అన్నారు. గతంలో మున్సిపాలిటీకి వచ్చిన నిధులను అన్ని వార్డులకు అరకొరగా కేటాయించి పనులు చేసే విధానానికి స్వస్తి పలుకుతున్నామని, ఒక వార్డును పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని ఆ వార్డులోని డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్, తాగునీరు వంటి అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే విధంగా నూతన కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.

25వ వార్డులో రూ.1.47 కోట్ల అభివృద్ధి పనులకు తొలి సంతకం

చైర్పర్సన్ ప్రమాణ స్వీకారం అనంతరం రూ.1.47 కోట్ల అభివృద్ధి పనులకు తొలి సంతకం చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. 25వ వార్డు ప్రజలు తమపై విశ్వాసం ఉంచి 11,100 పైచిలుకు మెజారిటీ అందించారని, ఆ వార్డును 100 శాతం అభివృద్ధి చేయడానికి ఈ కార్యక్రమం అంకురార్పణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు జామియా మసీదు నుంచి కంచుకోట వరకు రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ఎస్టిమేషన్ సిద్ధం చేసి, త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

ప్రతి వార్డుకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక.

నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు గతానికి భిన్నంగా ఆలోచించి, తమ వార్డుల సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అధికారులతో కలిసి వార్డుల వారీగా డీపీఆర్లు సిద్ధం చేసి, ప్రతి వార్డులో 100 శాతం మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితికి స్వస్తి పలుకుతామని, పారదర్శకమైన, అవినీతి రహిత పరిపాలన అందించడమే కూటమి లక్ష్యమని స్పష్టం చేశారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

కదిరి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్ పథకం కింద చెర్లోపల్లి రిజర్వాయర్ నుంచి నదీ జలాలను మున్సిపాలిటీకి అందించే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టామని, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

బైపాస్ రోడ్డు పనులు త్వరలో పూర్తి.

చాలా సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బైపాస్ రోడ్డు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో మంజూరైన ఈ ప్రాజెక్టులో ఒకవైపు ట్రాఫిక్ ప్రారంభమైనప్పటికీ, మరోవైపు పనులు పూర్తికాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

ఈ సమస్య పరిష్కారం కోసం ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఎమ్మెల్యే హోదాలో కోర్టులో ఇంప్లీడ్ అయ్యానని, త్వరలోనే సమస్యను పరిష్కరించి బైపాస్ రోడ్డును పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

రూ.29 కోట్ల HAM నిధులతో రోడ్ల అభివృద్ధి

కదిరి పట్టణంలోని ప్రధాన రహదారుల విస్తరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (HAM) కింద రూ.29 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ సిద్ధం చేసి, ప్రజాప్రముఖులు, స్టేక్హోల్డర్లకు పవర్పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని పేర్కొన్నారు. సుమారు రూ.27 కోట్లతో ఇక్బాల్ రోడ్డు, తిరువీధుల విస్తరణ పనులు చేపట్టనున్నామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా కదిరి మున్సిపాలిటీకి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

యువతకు ప్రాధాన్యత అవినీతి రహిత పాలన

నూతన చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ యువతకు చెందినవారని, నవతరంతో కదిరి మున్సిపాలిటీలో నూతన పాలనకు శ్రీకారం చుడుతున్నామని ఎమ్మెల్యే అన్నారు.

సాధారణ కుటుంబం నుంచి వచ్చిన, ఉన్నత విద్యను అభ్యసించిన యువకుడికి వైస్ చైర్పర్సన్ బాధ్యతలు అప్పగించడం ద్వారా వెనుకబడిన వర్గాలకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న గౌరవాన్ని చాటుకున్నామని తెలిపారు.

వడ్డెర సామాజిక వర్గానికి రాజకీయంగా సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్నామని, వారి అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

రాబోయే రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పారదర్శకంగా, అవినీతి రహితంగా, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన అందిస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు.

ఈ విజయానికి కృషి చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలు, టీడీపీ, జనసేన, బీజేపీ కుటుంబ సభ్యులు, పాత్రికేయ మిత్రులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు అందించిన విజయాన్ని కదిరి ప్రాంత అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి అంకితం చేస్తామని తెలిపారు.

శ్రీకాళహస్తి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పేట బాలాజీ రెడ్డి

శ్రీకాళహస్తి, నవంబర్ 23(విజన్ ఆంధ్ర ప్రతినిధి)

విజయమే లక్ష్యంగా విస్తృత ఎన్నికల ప్రచారం!

బ్యాలెట్ నంబర్ 3 । సైకిల్ గుర్తు.

శ్రీకాళహస్తి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా, కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పేట బాలాజీ రెడ్డి విజయమే లక్ష్యంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి బొజ్జల రిషితా రెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

పట్టణంలోని 18, 23, 24, 25వ వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను, ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పాలన ఎంతో బాగుందని, ముఖ్యంగా రోడ్ల నిర్మాణం, కాలువల మరమ్మతులు వంటి మౌలిక సదుపాయాల పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, పట్టణ సర్వతోముఖాభివృద్ధి కూటమితోనే సాధ్యమని భరోసా కల్పించారు.

వార్డు వారీగా కూటమి కౌన్సిలర్ అభ్యర్థులు:

18వ వార్డు నివేదిత మోరే

23వ వార్డు కె. విజయ

24వ వార్డు ఝాన్సీ

25వ వార్డు నెమళ్లూరు సుబ్రహ్మణ్యం గారు (బుజ్జీ)

శ్రీకాళహస్తి పట్టణం మరింత అభివృద్ధి చెందాలన్నా, మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడాలన్నా కూటమి అభ్యర్థుల విజయం ఎంతో అవసరమని శ్రీమతి బొజ్జల రిషితా రెడ్డి గ అన్నారు.

నవంబర్ 26న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థి పేట బాలాజీ రెడ్డి బ్యాలెట్ నంబర్ 3 (సైకిల్ గుర్తు) పై, అలాగే ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి



భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలిపారు.

పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ గా మేకల ఈశ్వర్ ప్రమాణ స్వీకారం

పుట్టపర్తి, నవంబర్ 23(విజన్ ఆంధ్ర ప్రతినిధి)

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి పురపాలక సంఘం ఎన్నికల్లో భాగంగా సోమవారం పుట్టపర్తిలో జరిగిన మున్సిపల్ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జనసేనకు సంబంధించిన మేకల ఈశ్వర్ మున్సిపల్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నూతన మున్సిపల్ చైర్మన్ మేకల ఈశ్వర్ గారికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కదిరి జనసేన నాయకులు, బ్లూమూన్ సంస్థల అధినేత మంచి శివశంకర్ , మల్లెం మోహన్ (రాము) , భూక్య రవీంద్ర నాయక్ , పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివ ప్రసాద్ , పుట్టపర్తి నాయకులు తోట్టి గంగాధర్ గారు, మరియు కాపునాడు జిల్లా అధ్యక్షుడు ధర్మవరం కు చెందిన ఇటికింటి మహేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మేకల ఈశ్వర్ నాయకత్వంలో



పుట్టపర్తి పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆకాంక్షించారు.

The imprint line should be printed legibly as Printed by Published by JAKKULA NARENDER on behalf of JAKKULA NARENDER, printed at and published at 76-6-01 BHATSING ROAD CHATIYNA APTS NEAR SWATHI CENTER BHAVANIPURAM VIJAYAWADA editor JAKKULA NARENDER.